


## ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలి

భూగర్భ జలాలను పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రతి ఒక్కరు నీటి గుంతలు ఏర్పాటు చేసుకోవాలి : కలెక్టర్ సత్యప్రసాద్


2లో




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 14, జులై 2026 16 పేజీలు

### నీళ్లు ఎత్తిపోయండి...

# ప్రాజెక్టులు నింపండి

**శిఖండి రిపోర్టుతో రాష్ట్రానికి నష్టం...!**

**మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామరావు..**

**ఎన్డీఎస్ఏ నివేదికను తప్పుపట్టిన కేటీఆర్**

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త: మేడిగడ్డ బ్యారేజీ వద్ద రోజుకు లక్ష క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఎత్తిపోతలను చేపట్టకపోవడంపై మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామరావు(కేటీఆర్) ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం కరీంనగర్ లో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా కరీంనగర్ లోయర్ మానేరు డ్యాంలో నీటి మట్టాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు... కన్నెపల్లి పంప్ హౌస్ వద్ద నీటి ప్రవాహం 97 మీటర్లు ఉన్నా, మోటార్లు ఆన్ చేయక పోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు.

2లో

### పరిష్కారం

## దిశగా కదలిక

వేతన సవరణ, పీఆర్‌పీపై త్వరలో నిర్ణయం

యాజమాన్యానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టమైన ఆదేశాలు

రెండు నుంచి మూడు నెలల్లో సానుకూల నిర్ణయం తీసుకోవాలని సూచన



2లో

గోదావరి ఖని, ప్రభాత వార్త: సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తున్న సుమారు 2,200 మంది అధికారుల సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం కీలకంగా స్పందించింది. కోల్ ఇండియా అనుబంధ సంస్థల తరహాలో వేతన సవరణ, పర్‌ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్ (పీఆర్‌పీ) అమలుకు సంబంధించిన అంశాలను అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, రెండు నుంచి మూడు నెలల్లో సానుకూల నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు.

## మిల్లుల్లో తనిఖీలేవి..?



మిల్లుల నుంచి అక్రమంగా తరలుతున్న సిఎమ్ఆర్ ధాన్యం

వడ్ల కుంభకోణం కేంద్రంగా కోనరావుపేట

చోద్యం చూస్తున్న అధికారులు

కోనరావుపేట నుండి పెద్దపల్లికి వరి ధాన్యం అక్రమ రవాణా

అధికారుల కనుసన్నల్లో అక్రమ వడ్ల దందా.?

2లో

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: వడ్ల అక్రమ రవాణాలో కోనరావుపేట కేంద్ర బిందువుగా మారింది. ఇటీవల వడ్ల కుంభకోణం సంచలనము రేపగా, ఆ సంఘటన మరువముందే మరో కుంభ కోణం వెలుగు చూసింది. మిల్లుల నుంచి అక్రమంగా వడ్లను మరో జిల్లాకు తరలించేందుకు అక్రమర్జ నకు మిల్లర్లు తెరలేపారు. సి ఎమ్ ఆర్ ధాన్యం బకాయిలు కోట్లల్లో ఉండగా వాటిని పుడ్చ్చేదుకు మిల్లర్లు అడ్డదారిని అశ్రయించారు.

# పరిష్కారం దిశగా కదలిక

## వేతన సవరణ, పీఆర్‌పీపై త్వరలో నిర్ణయం

## యాజమాన్యానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టమైన ఆదేశాలు

## రెండు నుంచి మూడు నెలల్లో సానుకూల నిర్ణయం తీసుకోవాలని సూచన



**గోదావరి ఖని, ప్రభాత వార్త:** సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తున్న సుమారు 2,200 మంది అధికారుల సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం కీలకంగా స్పందించింది. కోల్ ఇండియా అనుబంధ సంస్థల తరహాలో వేతన సవరణ, పర్‌ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్ (పీఆర్‌పీ) అమలుకు సంబంధించిన అంశాలను అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, రెండు నుంచి మూడు నెలల్లో సానుకూల నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. ఇటీవల సింగరేణి అధికార సంఘం ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి అధికారుల పెండింగ్ సమస్యలను వివరించారు. తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్ సింగరేణికి లభించడంలో ఆయన చేసిన కృషికి కృతజ్ఞతలు తెలుపుతూ, వేతన సవరణ, పీఆర్‌పీ అమలు, ఇతర సేవా అంశాలపై త్వరితగతిన నిర్ణయం తీసుకునేలా యాజమాన్యానికి సూచనలు చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో సోమవారం సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి, డైరెక్టర్ (పర్సనల్ అండ్ ఫైనాన్స్) గౌతమ్ పోట్రుతో ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. అధికారుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అత్యవసరంగా పరిష్కరించే చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అధికార సంఘం నాయకులతో చర్చలు జరిపి వారికి విశ్వాసం కల్పించాలని, పెండింగ్ అంశాలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని యాజమా న్యానికి దిశానిర్దేశం చేశారు. సింగరేణి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక కలాంటి సంస్థ అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన ఇంధన భద్రతను కల్పించడంలో కార్మికులు, అధికారులు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. సంస్థలో సానుకూల వాతావరణం కొనసాగాలంటే అధికారుల సమస్యలు ఎప్పటికప్పు డు పరిష్కారం కావాలని సూచించారు. మారుతున్న ప్రపంచ పరిస్థితుల్లో బొగ్గు రంగంలో పోటీ రోజురోజుకు పెరుగుతోందని, అలాంటి పరిస్థితుల్లో ఉత్పత్తి, విక్రయాల్లో సింగరేణి మరింత సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త బొగ్గు బ్లాక్‌ల వినియోగం, విస్తరణ ప్రణాళికలు, ప్రత్యామ్నాయ రంగాల్లో అడుగులు వంటి అంశాల్లో అధికారులు చొరవ చూపాలని కోరారు. సింగరేణిని జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి సంస్థగా తీర్చిదిద్దడంలో అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.

### ప్రభుత్వానికి పూర్తి సహకారం:

అధికార సంఘం ఉప ముఖ్యమంత్రి జోక్యంతో తమ సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమైందని సింగరేణి అధికార సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి పెద్ది నరసింహులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సింగరేణి భవిష్యత్తు కోసం తీసుకుంటున్న చర్యలను స్వాగతిస్తున్నామని తెలిపారు. సంస్థ అభివృద్ధి, విస్తరణ, ఉత్పత్తి పెంపు లక్ష్యాల సాధనలో అధికారులంతా పూర్తి సహకారం అందిస్తారని, సింగరేణి పురోగతికి అంకితభావంతో పనిచేస్తామని స్పష్టం చేశారు.

# మిల్లుల్లో తనిఖీలేవి..?

## మిల్లుల నుంచి అక్రమంగా తరలుతున్న సిఎమ్ఆర్ ధాన్యం

## వడ్ల కుంభకోణం కేంద్రంగా కోనరావుపేట

## చోద్యం చూస్తున్న అధికారులు

## కోనరావుపేట నుండి పెద్దపల్లికి వరి ధాన్యం అక్రమ రవాణా

## అధికారుల కనుసన్నల్లో అక్రమ వడ్ల దందా.?



**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** వడ్ల అక్రమ రవాణాలో కోనరావుపేట కేంద్ర బిందువుగా మారింది. ఇటీవల వడ్ల కుంభకోణం సంచలనము రేపగా, ఆ సంఘటన మరువముందే మరో కుంభకోణం వెలుగు చూసింది. మిల్లుల నుంచి అక్రమంగా వడ్లను మరో జిల్లాకు తరలించేందుకు అక్రమార్జ నకు మిల్లర్లు తెరలేపారు. సి ఎమ్ ఆర్ ధాన్యం బకాయిలు కోట్లల్లో ఉండగా వాటిని పుడ్చేందుకు మిల్లర్లు అడ్డదారిని అశ్రయించారు. అందులో భ్భాగగానే కోనరావుపేట మండలం కొలనూర్ శివారులోనే ఓ రైస్ మిల్లు నుండి ధాన్యం లారీలు విక్రయించి వచ్చిన సొమ్ముతో ప్రభుత్వ బకాయిలు చెల్లించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది.కొలనూరు నుండి పెద్దపెల్లి జిల్లా కేంద్రానికి వడ్ల లారీలను తరలించేందుకు సిద్ధమయ్యారు. వరి ధాన్యం లారీని అక్రమ రవాణా చేసే క్రమంలో చంద్రంపేటలో స్థానికులు అడ్డుకొని సివిల్ సప్లై అధికారులకు అప్ప చెప్పడంతో మరొక కుంభకోణం వెలుగు చూసింది. మండలంలో ఇటీవల వడ్ల కుంభకోణానికి కేంద్ర బిందువుగా మారడంతో రైస్ మిల్లుల హబ్ గా ఉన్న మండలంలోనే అక్రమంగా లారీలను వరి ధాన్యం తరలించి సొమ్ముచేసుకునేందుకు మిల్లర్లు ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగానే శనివారం కొలనూర్ శివారులోని నుండి పెద్దపల్లి జిల్లాకు అక్రమంగా ధాన్యం లారీలను తరలిస్తుండగా అధికారులకు పట్టుపడిది. పట్టుబడిన లారీతో విస్తూ పోయే నిజాలు బయటకు వచ్చాయి. గతం లో ఇదే మిల్లుకు హుజురాబాద్ నుండి పీడీస్ బియ్యం బొలెరో వాహనం తరలిరాగా విజిలెన్స్ ఆధికారులు పట్టుకొని జరిమానా విధించినప్పటికి,ఆ మిల్లు వ్యవహారంలో ఎలాంటి మార్పు రాలేదు. అదే అక్రమార్జన ధ్యేయంగా వరి ధాన్యం విక్రయించి, వచ్చిన సొమ్ముతో ప్రభుత్వ బకాయిలు చెల్లించేందుకు సిద్ధమయ్యారు. కానీవారి వ్యూహం బెడిసి కొట్టడంతో అక్రమార్కుల చిట్టా జిల్లా సివిల్ సప్లై అధికారుల చేతికి చిక్కింది. ఈ వ్యవహారంపై లోతుగా దర్యాప్తు చేయాలని జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ ఆదేశాలు జారీ చేయడంతో ఆదివారం సివిల్ సప్లై అధికారులు సదర్ రైస్ మిల్లులో తనిఖీలు చేపట్టారు. తదుపరి చర్యల కోసం జిల్లా అధికారులకు నివేదిక పంపినట్టు సమాచారం. ఏది ఏమైనా కొనరావు పేట మండలం వడ్ల అక్రమ రవాణా కుంభకోణం కేంద్రంగా మారడంతో రాష్ట్రంలోనే చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా మిల్లులో తనిఖీలు చేపట్టి, ప్రభుత్వం ఖజానాకు గండి కొట్టకుండా జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలి

## భూగర్భ జలాలను పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత

## ప్రతి ఒక్కరు నీటి గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ప్రతినీటి చుక్క ను ఒడిసి పట్టుకొని భూగర్భ జలాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో జల్ సంచయ్ జన్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా "క్యాచ్ ది రైన్ సేవ్ ఎవ్రీ డ్రాప్ "అంశంపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో పాటు జగిత్యాల మున్సిపాలిటీ అధికారులు,సిబ్బంది, వివిధ శాఖల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమం ప్రారంభంలో అధికారులు నీటి సంరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూ వర్షపు నీటిని వృథా కాకుండా ఒడిసిపట్టాలని, వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలను నూతనంగా ఏర్పాటు చేయడంతో పాటు, ఇప్పటికే ఉన్న నిర్మాణాలను సక్రమంగా నిర్వహించాలని కోరారు. తద్వారా భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, వర్షం పడిన చోటే పడినప్పుడే నీటిని నిల్వ చేయాలి అనే "క్యాచ్ ది రైన్ " సందేశాన్ని ప్రతి ఇంటికి, ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి, ప్రతి విద్యాసంస్థకు విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వ భవనాలు, కమ్యూనిటీ హాళ్లు, వాణిజ్య సముదాయాలు గృహాలలో తప్పనిసరిగా రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం కేవలం ప్రభుత్వ కార్యక్రమంగానే కాకుండా, ప్రజల భాగస్వా మ్యంతో ఒక జనాందోళనగా మారాలని ఆకాంక్షించారు. దేశవ్యాప్తంగా వర్షపు నీటి సంరక్షణ, రైన్వాటర్ హార్వెస్టింగ్, ప్రజా అవగాహన పెంపు లక్ష్యంగా ఈ ప్రచారం నిర్వహించబడుతోందని స్పష్టం చేశారు. జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరూ బాధ్యతగా స్పందించి, ప్రతి ఇంటిలో మరియు ప్రతి సంస్థలో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని జగిత్యాల మునిసిపాలిటి కమీషనర్ విజ్ఞప్తి చేశారు. రాబోయే భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు.



## నీళ్లు ఎత్తిపోయండి...

# ప్రాజెక్టులు నింపండి...

## శిఖండి రిపోర్టుతో రాష్ట్రానికి నష్టం...!

## మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామరావు..

## ఎన్డీఎస్ఏ నివేదికను తప్పుపట్టిన కేటీఆర్

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** మేడిగడ్డ బ్యారేజీ వద్ద రోజుకు లక్ష క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఎత్తిపోతలను చేపట్టకపోవడంపై మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామరావు(కేటీఆర్) ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం కరీంనగర్ లో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా కరీంనగర్ లోయర్ మానేరు డ్యాంలో నీటి మట్టాన్నీ పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు... కన్నెపల్లి పంప్ హౌస్ వద్ద నీటి ప్రవాహం 97 మీటర్లు ఉన్నా, మోటార్లు ఆన్ చేయక పోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. గోదావరి బేసిన్‌లోని ప్రాజెక్టులన్నీ నీరు లేక వెలవెలబోతున్నాయని అన్నారు. ఇక భవిష్యత్తులో తాగునీటి ఎద్దడి, విద్యుత్ కొరత ఏర్పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు ఇప్పటికే గ్రౌటింగ్ పనులు పూర్తయినందున, పరిమితంగానైనా నీటిని ఎత్తిపోసి ప్రాజెక్టులను నింపవచ్చని కేటీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై తాను చేసిన ఆరోపణలు అబద్ధాలని తేలుతాయనే భయంతోనే సీఎం రేవంత్ రెడ్డి కావాలని మోటార్లు ఆన్ చేయడం లేదని ఆరోపించారు. ఎన్డీఎస్ఏ ఇచ్చిన రిపోర్టును ఖిశిఖండి రిపోర్టుఖిగా అభివర్ణించిన కేటీఆర్, సరైన పరీక్షలు లేకుండానే రాజకీయ దురుద్దేశంతో ఈ నివేదిక ఇచ్చారని విమర్శించారు. రైతుల కోసం తాము రక్తదానం చేసినా, కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టులతో అడ్డుకుందని, రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ధ్వజమెత్తారు. సీఎం భాష, ప్రవర్తన హుందాగా లేవని పేర్కొన్న ఆయన, రైతుల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని కోరారు. తక్షణమే కన్నెపల్లిలో మోటార్లు ఆన్ చేసి, ప్రాజెక్టులను నింపాలని, అహంకారాన్ని వీడి రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేయాలని డిమాండ్ చేశారు. వచ్చే 100 రోజుల్లో కన్నెపల్లి వద్ద నీటి ప్రవాహం ఉంటుందని, సరైన సమన్వయంతో రోజుకు రెండు మూడు టీఎంసీలు నీరు ఎత్తిపోస్తే రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను నింపుకోవచ్చని కేటీఆర్ వివరించారు...ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, కౌశిక్ రెడ్డి,మాజీ మంత్రి జీవన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్,బిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# కొండెక్కిన చికెన్, కోడి గుడ్ల ధరలు.....

## అధికారులు స్పందించి పెరిగిన ధరలు అదుపు చేయాలి...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;** పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందనంత దూరంలో చికెన్, కోడిగుడ్ల ధరలు అమాంతం పెరిగిపోయాయి. సామాన్య ప్రజలు వాటిని కొనుగోలు చేయడానికి జంకుతున్నారు. కోడి గుడ్డు తినడం ఆరోగ్యానికి మంచిదని పోషకాహార నిపుణులు చెప్తుండగా కోడి గుడ్డు ధర చూస్తే వాటిని కూడా కొనుక్కొని తినలేని పరిస్థితులు ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. జూన్లో కిలో కోడి మాంసం 270 నుండి 280 వరకు రిటైల్ మార్కెట్లో అన్నారు. జూలై నెల ప్రారంభం నుండి ఆ ధర రూ 300కు చేరి గత వారం రోజుల నుండి 320 కి చేరింది. అదే రీతిలో కోడిగుడ్ల ధరలు సైతం అమాంతం పెరిగిపోయాయి. జూన్ మాసంలో రిటైల్ దుకాణాల్లో గుడ్డు ధర రూ 7 ఉండగా ప్రస్తుతం రూ 7.50 నుండి రూ 8 వరకు అమ్ముతున్నారు. చికెన్ గుడ్ల ధరలు అడ్డగోలుగా పెరిగిపోవడంతో సామాన్య ప్రజలు వాటిని కొనుగోలు చేయడానికి జంకుతున్నారు. కొన్ని రోజులుగా ధరలు పెరగడంపై మిఠాయిలు వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ధరలు అడ్డగోలుగా పెరగడంతో చికెన్ అమ్మకాలు తగ్గి తమ లాభాలు తగ్గాయని రిటైల్ వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అమ్మకాలు లాభాలు తగ్గడంతో దుకాణాల నిర్వహణ కష్టంగా మారిందని పలువురు రిటైల్ వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోడిగుడ్ల ధరలు విపరీతంగా పెరగడంతో ప్రభుత్వ అధికారులు స్పందించి ధరలు అదుపు చేయాలని ప్రజలు కోరుతున్నారు. జూలై మాసం ఆరంభం నుండి వాటి ధరలు అడ్డవోలుగా పెరిగాయని విమర్శలు వస్తున్నాయి. కాగా కోళ్ల పెంపకం చేపట్టే కంపెనీలు సిండికేట్గా ఏర్పడి చికెన్ గుడ్ల ధరలు ఇష్టానుసారంగా పెంచారని రిటైల్ చికెన్ వ్యాపారులు ప్రజలు ఆరోపిస్తున్నారు.పెరిగిన ధరలు అదుపు చేసి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పరిశీలించిన కౌన్సిలర్ పుణ్యబాబు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మున్సిపాలిటీ 13వ వార్డు, అంబేద్కర్ భవనం వద్ద ఉన్న



24, 25 పోలింగ్ బూత్‌లలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ హెల్ప్ డిస్క్ కార్యక్రమాన్ని కౌన్సిలర్ సందమల్ల పుణ్యబాబు పరిశీలించారు. ఓటరు నమోదు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని, అర్హులైన ప్రతి ఒక్కరినీ నమోదు చేయాలని బీఎల్ఓలను ఆయన కోరారు. 18 ఏళ్లు నిండిన యువత తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొప్పుల జ్యోతి, బిఎల్ఓలు కొలుగూరి సరస్వతి, కొయ్యడ లక్ష్మి, దాసరి పద్మ, తిరుమల, వార్డ్ ఆఫీసర్ నాగరాజు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను వేగవంతం చేయాలి డిప్యూటీ మేయర్ సునీల్ రావు

*కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:*

నగరంలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ నత్తనడకన సాగుతుండటంపై బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ మేయర్, ప్రస్తుత కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బూత్ లెవెల్ అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నగరంలో ఈ ప్రక్రియ మందకొడిగా సాగుతోందని, ఇప్పటివరకు కనీసం 30 శాతం కూడా పూర్తి కాలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధికారులకు, బీఎల్ఓలకు పలు కీలక సూచనలు, హెచ్చరికలు జారీ చేశారు. ఓటర్లందరికీ ఫారాలు అందాయో లేదో బీఎల్ఓలు వెంటనే సరిచూసుకోవాలనీ, ఫారాలు అందని వారికి రెండు రోజుల్లోగా పంపిణీ చేయాలని సూచించారు. పంపిణీ చేసిన ఫారాలను తిరిగి రెండు రోజుల్లోగా సేకరించి, వెంటనే ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేయాలని. ఏ ఒక్క ఓటరుకు అన్యాయం జరగకుండా, ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన పూర్తి బాధ్యత బీఎల్ఓలదేనని అన్నారు. పౌరుల హక్కులకు సంబంధించిన అత్యంత ప్రాధాన్యత గల అంశం కాబట్టి సీరియస్‌గా తీసుకోవాలని, విధి నిర్వహణలో బీఎల్ఓలు ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించకూడదన్నారు. ప్రతి ఒక్కరూ 24 గంటల పాటు డ్యూటీలో ఉండి, బాధ్యతాయుతంగా పని చేసి తీరాలని కోరారు. అవసరమైతే వివిధ రాజకీయ పార్టీలకు చెందిన బీఎల్ఏ2 (బూత్ లెవల్ ఏజెంట్లు)ల సహకారం తీసుకోవాలని, వారి సమన్వయంతో ఎలాంటి తప్పులు లేని కచ్చితమైన ఓటర్ల జాబితాను తయారు చేయాలని తెలిపారు. అధికారులు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేసి, కరీంనగర్ నగరంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను వెంటనే తప్పులు లేకుండా పూర్తి చేయాలని యాదగిరి సునీల్ రావు గారు ఈ సందర్భంగా సూచించారు. సమావేశంలో అధికారులు, బీఎల్ఓలు పాల్గొన్నారు.



## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

నగరంలోని భగత్ నగర్ ప్రాంతానికి చెందిన వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకుని ఆత్మహత్య పాల్పడ్డాడు. వన్ టౌన్ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. భగత్ నగర్ కు చెందిన కోడూరి సందీప్ (40)



సోమవారం ఉదయం యధావిధిగా బయటకు వెళ్లి వచ్చి తన ఇంట్లో పై అంతస్తులో ఉన్న గదిలోకి వెళ్లి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్యను టీ తీసుకు రమ్మని చెప్పి పైకి వెళ్లిన సందీప్ ఎంతకీ తిరిగి రాకపోవడంతో పైకి వెళ్లి చూసేసరికి అప్పటికే మృతి చెందాడు. మృతుని జేబులో అప్పుకు సంబంధించి పత్రం లభ్యం కావడంతో ఆర్థిక ఇబ్బందులతోనే ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. మృతుని భార్య సమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పంచదార నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించినట్లు ఇన్స్పెక్టర్ రామచంద్ర రావు తెలిపారు.

## చికిత్స పొందుతూ మృతి

*కరీంనగర్ క్రైమ్ ప్రభాత వార్త:*

కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుల గ్రామానికి చెందిన వ్యక్తి



అనారోగ్య కారణాలతో ఆత్మహత్యయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. రూరల్ పోలీసుల కథనం వరకు ఎరుకులకు చెందిన ఈగొర్ల మల్లేష్ (51) గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. చికిత్స చేయించుకున్న ఫలితం లేకపోవడంతో మనస్థాపానికి గురై ఈ నెల 9న క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ప్రతిని కుమారుడు మనోహర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా జాతీయ నలిపురుగుల నిర్మూలన దినోత్సవం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో సోమవారం జాతీయ నలిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఒక చిన్న మాత్ర... పిల్లల ఆరోగ్యానికి గొప్ప రక్షణ, నలిపురుగుల నివారణ మాత్ర ప్రతి చిన్నారి హక్కు ప్రతి తల్లిదండ్రుల బాధ్యత అనే నినాదాలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని 1 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న విద్యార్థినులకు ఆల్బెండజోల్ మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పిల్లల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, పాఠశాలలు, అంగన్ వాడి కేంద్రాల ద్వారా ఈ మాత్రలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.టి.సి.ఓ హిమబిందు, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ ప్రభుదాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుమల, సి.డి.పి.ఓ సుగుణ, కౌన్సిలర్లు సునీత, శ్రీలేఖ, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## హత్య కేసులో నిందితుడి అరెస్ట్... రిమాండ్

*జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లోని మామిండ్లవాడకు చెందిన చింత సునీత(35) హత్య కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు హుజూరాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి సోమవారం తెలిపారు. హత్య జరిగిన కేవలం 36 గంటల్లోనే ఈ కేసును ఛేదించినట్లు వివరించారు. సోమవారం హుజూరాబాద్ పోలీసు స్టేషన్ లో హత్య కేసు వివరాలను ఆమె వెల్లడించారు. హుజూరాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామానికి చెందిన



చింత సునీత (35) గత కొంతకాలంగా హుజూరాబాద్ మామిండ్లవాడలో నివాసం ఉంటుంది. ఆమె భర్త కుమార్ మృతి చెందగా, గత ఐదు సంవత్సరాలుగా మోతే కిరణ్ తో సహజీవనం చేస్తుంది. వీరిద్దరు మామిండ్లవాడ గ్యాస్ గోదాం సమీపంలో ఓ అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నారు. సునీత తన పక్కన ఉన్న ఇంట్లో ముత్తోజు భాగ్య అనే మహిళతో స్నేహం పెంచుకుందన్నారు. తరచూ వీరిద్దరు కలిసి తిరుగుతుండటంతో సునీత వ్యభిచారం చేస్తుందనే అనుమానం కిరణ్ కలిగిందన్నారు. ఈ అనుమానంతో ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవన్నారు. ఈ నెల 10న కిరణ్, సునీత ఇద్దరు కలిసి మద్యం సేవింవారన్నారు. ఇదే విషయమై మళ్లీ గొడవ జరగడంతో ఆగ్రహానికి గురైన కిరణ్ ముందుగా సునీత గొంతును చేతులతో పిసికి, అనంతరం చిర ముక్కతో గొంతు బిగించి, కాలితో మెడపై తొక్కి హత్య చేశాడన్నారు. ఎవరికి తనపై అనుమానం రాకుండా ఉండేందుకు సునీత మృతదేహాన్ని ఎత్తుకొని వెళ్లి తన స్నేహితురాలైన ముత్తోజు భాగ్య ఇంటి సమీపంలోని బావిలో పడేశాడన్నారు. సునీత ధరించిన లో దుస్తులు (ప్యాంట్, డ్రాయర్) ను బావికి సమీపంలోని చెట్టు వద్ద పడవేసి, అక్కడి నుంచి పరారై కరీంనగరకు వెళ్లిపోయాడని పేర్కొన్నారు. సిఐ కరుణాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 13న సోమవారం హుజూరాబాద్ కు తిరిగి వచ్చాడనే పక్కా సమాచారం అందటంతో నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా, స్వచ్ఛందంగా నేరాన్ని ఒప్పుకున్నాడన్నారు. సంఘటన జరిగిన ఇంటిని, మృతదేహాన్ని పడవేసిన బావిని, దుస్తులు పడవేసిన స్థలాన్ని చూపించాడన్నారు. సంఘటన స్థలం నుంచి పగిలిన గాజులు, గాజు ముక్కలు, పుస్తెల పూసలు, కాలి పట్టి తదితర కీలక ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే బావి సమీపంలో పడవేసిన మృతురాలి లో దుస్తులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, కేసు దర్యాప్తు కొనసాగుతోందని వివరించారు. మహిళ హత్య కేసును కేవలం 36 గంటల్లోనే ఛేదించి నిందితుడిని పట్టుకున్నామన్నారు. సిఐ కరుణాకర్, ఎస్ఐ లు రవి, శ్రీనివాసరావు, సిబ్బంది మోహన్, అవినాష్, మహేందర్, శ్రీధర్, అనిల్ లను ఏసిపి అభినందించారు.

## రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి(60) మృతిచెందినట్లు రామగుండం ప్రభుత్వ రైల్వే హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి ప్రకటనలో తెలిపారు. బిసుగిరిషరీఫ్ జమ్మికుంట రైల్వే స్టేషన్ల మధ్య దిగువ లైన్లో వెళ్లే ఏపీ సంపర్క్ క్రాంతి ఎక్స్ప్రెస్ రైలు కింద పడి ఆత్మ హత్యకు పాల్పడినట్లు తెలుస్తుందని తెలిపారు. మృతుడు లేత పింక్ కలర్ టీ షర్ట్, నలుపు రంగు నెక్కర్ దానిపై తెలుపు గీతల డిజైన్ గలది ధరించి ఉన్నాడనీ మృతుని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు గాని వస్తువులు గాని లేవనీ తెలిపారు. శవాన్ని జమ్మికుంట ప్రభుత్వ హాస్పిటల్ మార్చురీ లో భద్రపర్చామని అన్నారు. ఈ కేసును రామగుండం ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి పరిశోధన చేయుచున్నామని ఏమైనా వివరాలు తెలిసినచో ఫోన్ నెంబర్ 9949304574, 8712658604 కి సమాచారం అందించాలని కోరారు.

# టీఆర్ రిజిస్ట్రేషన్ లేకుండా వాహనాల విక్రయం

## షోరూం నిర్వాహకులకు షోకాజ్ నోటీసులు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని పలు ద్విచక్ర వాహనాల షోరూంలపై రవాణాశాఖ అధికారులు సోమవారం రోజున ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా రవాణాశాఖ అధికారి సంధాని మొహమ్మద్ ఆధ్వర్యంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సి.హెచ్. రామారావు, ఎం. సాయి చరణ్ తమ సిబ్బందితో కలిసి షోరూంలను తనిఖీ చేశారు. తనిఖీల్లో కొన్ని షోరూంలు తాత్కాలిక (టీఆర్) రిజిస్ట్రేషన్ లేకుండానే ద్విచక్ర వాహనాలను విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. నిబంధనలను ఉల్లంఘించిన షోరూంల యాజమాన్యాలకు వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేశారు. రాష్ట్ర రవాణాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. వాహనాల విక్రయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఉల్లంఘనలు కొనసాగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కోరుట్ల వార్త

## రౌడీషీటర్లు, నేరస్తుల బైండోవర్

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని కోరుట్ల సిఐ కె. లక్ష్మీ నారాయణ, ఎస్ఐ ఎం. చిరంజీవి, మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి, కథలాపూర్ ఎస్సై రవి కిరణ్ ల ఆధ్వర్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మేడిపల్లి, కథలాపూర్లో ఉన్న రౌడీషీటర్లందరినీ, గతంలో మైనర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన నేరస్తులను పిలిచి బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి సత్ప్రవర్తన గురించి, మంచి నడవడిక కలిగి ఉండాలని కోరుట్ల సర్కిల్ పరిధిలో గుండాయిజం, రౌడీయిజం లాంటివి ఎక్కడ కూడా కనిపించకుండా, వినిపించకుండా ఉండాలని వీరందరిపైనే ప్రత్యేకంగా నిఘా ఉంచబడినట్లు హెచ్చరించారు.భవిష్యత్తులో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, భూతగాదాలు, డబ్బుల వివాదాలు, ఇతర తగాదాలు, మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన, వ్యాపారస్తులను, రియాల్టర్లను బెదిరించిన వారిపై కేసులు చేసి పీడీ యాక్ట్ నమోదు చేస్తామన్నారు

## నియామక పత్రం అందజేత

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



బిజెపి ఎండోమెంట్ ధార్మిక సెల్ జగిత్యాల జిల్లా కన్వీనర్ గా మాదవీర మాదవేణి నరేష్ నియమిస్తూ నియామక పత్రాన్ని ఎండోమెంట్ ధార్మిక సెల్ స్టేట్ కన్వీనర్అనవజ్జుల సూర్య ప్రకాష్, స్టేట్ కో కన్వీనర్ నిరంజన్ దేశాయ్, స్టేట్ జాయింట్ కన్వీనర్ భోగ రవికుమార్ హైదరాబాదులో అందజేశారు. నూతనంగా నియామకమైన నరేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

## ఘనంగా టీఆరెఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త :



తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు చర్లపల్లి అమరదీప్ గౌడ్ ఆధ్వర్యంలో టీఆరెఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. రాష్ట్ర నాయకులు తాండ్ర శ్రీనివాస్, మరిపల్లి మాధవి , అమరదీప్ గౌడ్ లు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో ప్రతి గ్రామ గ్రామాన టీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ జరుగుతుందన్నారు. జిల్లా నాయకులు కొండ యుగేందర్, పోతారం రమేష్, దొనకొండ సుజాత, పోలిచాలిమేలా లత, నీలగిరి రాజేందర్ రావు, బొంగోని మల్లేష్ గౌడ్, వొద్దినేని వెంకటేష్, ఎండీ ఇంతియాజ్ పాల్గొన్నారు

## విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని కొండాపూర్ జిల్లాపరిషత్ పాఠశాలలో జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలను న విద్యార్థులు అందరికీ అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తార్ ఖలీద్ మాట్లాడుతూ నులిపురుగుల వలన కలిగే నష్టం, పరిశుభ్రత, నివారణ చర్యలపై విద్యార్థులు అప్రమతంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఎన్ఎం ఊర్మిళా, ఆశ వర్కర్లు వాణి వసంతలతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రెండు చోట్ల ఓటు ఉంటే చట్టపరమైన చర్యలు తప్పవు

### ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారం తప్పనిసరిగా అందించాలి

భీమారం, ప్రభాతవార్త :



ఒకే వ్యక్తికి రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఓటు నమోదు ఉండటం చట్టవిరుద్ధమని భీమారం మండలంలోని తహసీల్దార్ కె. వరంధన్ తెలిపారు. రెండు నియోజకవర్గాల్లో లేదా రెండు రాష్ట్రాల్లో ఓటు నమోదు చేసుకొని ఎన్నికల్లో ఓటు వేస్తే ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ఏడాది వరకు జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రక్షాళనలో భాగంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రతి అర్హుడైన పౌరుడు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకొని ఎన్యూమరేషన్ ఫారం నింపి అందించాలని సూచించారు. ఓటర్ల జాబితాలో పారదర్శకత కోసం ఎన్నికల సంఘం డెమోగ్రాఫికల్లీ సిమిలర్ ఎంట్రీస్ (డీఎస్ఈ) సాఫ్ట్వేర్ ద్వారా ఒకే వ్యక్తికి సంబంధించిన అనుమానాస్పద, డూప్లికేట్ నమోదులను గుర్తిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం, అనర్హమైన నమోదులను తొలగించడం ఎన్నికల సంఘం లక్ష్యమని పేర్కొన్నారు. భీమారం మండలంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు సుమారు 60 శాతం ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తయ్యాయని తహసీల్దార్ తెలిపారు. మిగిలిన 40 శాతం ఓటర్లు కూడా ఎలాంటి ఆలస్యం చేయకుండా ఫారాలను పూర్తి చేసి అందించాలని కోరారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రజాస్వామ్య హక్కు మాత్రమే కాకుండా బాధ్యత కూడా అని, సరైన వివరాలతో ఓటర్ల జాబితాలో నమోదు కావడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలపడుతుందని తహసీల్దార్ కె. వరంధన్ తెలిపారు. ఓటర్లు అపోహలకు గురికాకుండా అధికారులకు సహకరించాలన్నారు.

## వర్షాలు కురవాలని ఆంజనేయస్వామికి ప్రత్యేక అభిషేకం

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలంలోని రాజలింగంపేట గ్రామ పరిధిలోని రాట్నాలపల్లి గ్రామంలో వర్షాలు సకాలంలో కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ గ్రామ ప్రజలు వాయుపుత్రుడు శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. దేశవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సంతోషంగా ఉండాలని, అన్నదాతలకు మంచి దిగుబడులు రావాలని, గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందాలని కోరుతూ స్వామివారికి నీటితో అభిషేకం చేసి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ త్రేతాయుగంలో శ్రీరాముడికి దూతగా సేవలందించిన ఆంజనేయస్వామి, ఈ కలియుగంలో కూడా తమ మొరను ఆలకించి వరుణ దేవుని అనుగ్రహంతో సకాలంలో వర్షాలు కురిసేలా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ గాజోజి చారి, ఉప సర్పంచ్ నేరెళ్ల సంజన రాజేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మీరేటి మల్లేశం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధ్ర సురేందర్ రావు, కాంగ్రెస్ గ్రామ ప్రధాన కార్యదర్శి జడ అశోక్, ఆరో వార్డు సభ్యులు జడ రాజు, గంగారం, ఎం. గంగారం, ఎన్. రవీందర్, జె. మహేష్, విలేష్ తుక్కయ్య, ఎం. సాయిరాం, జి. దేవేందర్, టి. జస్వంత్, టి. రాజం, ఆర్. రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త :



"జాతీయ నులిపురుగుల నిరులన దినోత్సవం"ను పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ బాలికల, బాలుర, గడి పాఠశాల, కేరళ, సాయి జీనియస్, లిటిల్ జీనియస్, గ్లోబల్, నవ జ్యోతి, కోరుట్ల పబ్లిక్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ లతోపాటు పలు ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలలలో హెల్త్ సిబ్బంది ఆల్బెండజోల్ టాబ్లెట్లను పంపిణీ చేశారు. ఆయా పాఠశాలల్లో నర్సరీ నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులకు ఈ టాబ్లెట్లను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో గడీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవత్ రాజ్, పలు ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపల్స్ ఎంఎ బారి సెలీనా బారి, తుమ్మనపల్లి సత్యనారాయణ, చౌకి రమేష్, బండి మహాదేవ్, సుజాత సుకుమారన్, గట్ల ప్రకాష్ లతోపాటు పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నిర్వహకులు, ఎఎన్ఎం, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## 25వ వార్డులో అభివృద్ధి పనులకు భూమి పూజ

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :



పట్టణంలోని 25 వ వార్డులో పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రూ. 6 లక్షల మున్సిపల్ నిధులతో చేపట్టనున్న అంతర్గత రహదారి నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి పనులను చైర్పర్సన్ ప్రారంభించారు. ఇటీవల ఏర్పాటు చేసిన బోరుబావిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కలాల రాధ సాయిచంద్, డిఈఈ అరుణ్ కుమార్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# నీచ రాజకీయాలు చేస్తున్న ఎంపీ అరవిందు

**ఏడు సంవత్సరాల లో కేంద్రీయ విద్యాలయ మాత్రమే చచ్చాడు**

**మాటలు ఎక్కువ పని తక్కువ**

**విమర్శలు కాదు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపెట్టాలి**

**నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాటలు కాదు చేతల్లో చూపెట్టాలి**

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్**



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాటల్లో కాదు నియోజకవర్గం అభివృద్ధి చేసి చేతల్లో చూపెట్టాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూకేంద్రీయ విద్యాలయం భూమిపూజ సజావుగా సాగిన తర్వాత ఎంపీ అరవింద్ ప్రెస్ మీట్ పెట్టి ఇష్టం వచ్చినట్టు మాట్లాడారు.ఎమ్మెల్యే సంజయ్ ముఖ్యమంత్రి మంత్రులను పార్లమెంటు సభ్యులను మంచి కోఆర్డినేట్ చేస్తూ నిధులు తెస్తారు అని డిల్లి కి కూడా తీసుకెళ్లారు.పార్లమెంట్ లో ఉన్న 8మంది ఎమ్మెల్యేలలో జగిత్యాల ఎమ్మెల్యే కు అభివృద్ధి పై తపన ఉంది అన్నారు.కేంద్రీయ విద్యాలయం ప్రారంభానికి ఎంపీ వస్తారు భూమిపూజ కు రారు అని అంటునారు అసలు బుర్ర పెద్దగా ఉంది కానీ బుర్ర లేని మాటలు మాట్లాడుతున్నారు.జీవన్ రెడ్డిని ప్రజలు తిరస్కరిస్తున్నారని నమ్మరని అంటూనే కాంగ్రెస్ జీవన్ రెడ్డిని వదులుకోవడం పెద్ద తప్పు అన్నారు.ప్రజలు నమ్మరు అని చెప్పిన జీవన్ రెడ్డిని బిజెపిలోకి ఆహ్వానించారు కానీ ప్రాణాలకు తెగించి కొట్లాడిన బిజెపి నాయకులు, కార్యకర్తలను మాత్రం విస్మరించారు జగిత్యాల లో మాజీ చైర్మన్ భోగ శ్రావణి అడ్డం పెట్టుకొని నీచ రాజకీయాలకు తెరలేపారు. జగిత్యాల ప్రజలు నాకు అండగా ఉన్నారు,మొదట తక్కువ ఓట్ల తో రెండుసార్లు మంచి మెజారిటీతో గెలుపొందాను.ఎంపీగా గెలిచి ఏడు సంవత్స రాలకు మొదటి ప్రాజెక్టు కేంద్రీయ విద్యాలయం జగిత్యాల కు తెచ్చారు.జగిత్యాల నియోజకవర్గానికి అనేక విద్యాసంస్థలు తీసుకువచ్చాను. అభివృద్ధి పనులు చేశాను.నిత్యం ప్రజల్లో ఉన్నాను.నా జీవితం తెలిచిన పుస్తకం.నాకు ఎలాంటి అక్రమ సంపాదనలు లేవు,అహంకారం లేదు.గురుకుల పాఠశాలలు మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ ,మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, పోలాస కళాశాల నూతన భవనం ఇలా అనేక విద్యా సంస్థలు జగిత్యాలకు తీసుకువచ్చాను భారతదేశంలో కేంద్రీయ విద్యాలయాలను ప్రారంభించింది కాంగ్రెస్.చలిగల్ గ్రామంలో వాళ్లంతరి కి రైతుల స్థలం సేకరించి స్థలం కేటాయించింది,నేడు కేంద్రీయ విద్యాలయానికి స్థలం ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత సంవత్సరం సహజ వ్యవసాయం అభివృద్ధి కోసం వాళంతరి స్థలం కేటాయించింది.రైతులకు యూరియా పంపిణీ లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యాప్ తీసుకువచ్చాయి.యూరియా యాప్,కేంద్రీయ విద్యాలయం,వలంతరి స్థలం విషయంలో అవగాహన లేదు.అవహేళన గా మాట్లాడుతున్నారు.పనులు తక్కువ మాటలు ఎక్కువ.ఇష్టా రీతిన మాట్లాడితే ఇకనుండి సహించేది లేదు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య,మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,బండ శంకర్,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ అడువల లక్ష్మణ్ ,బాలే శంకర్,క్యాదసు నాగయ్యా,ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్ ,కౌన్సిలర్ లు కమాల్, ప్రశాంత్ రావు, చీటి లక్ష్మీ ౖ నారాయణ,అహమ్మద్ అరుముల్ల పవన్ సలావుద్దీన్ మున్నా దయల శరత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేట్‌లో ఓటర్ల అవగాహన సదస్సు

**విద్యార్థులకు నీలి పురుగుల నివారణ మందుల పంపిణీ**

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలోని 13వ వార్డు లింగంపేట్ గ్రామంలో సోమవారం రెండు వేర్వేరు సేవా, అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు.దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న ఎస్ ఐ ఆర్ ఓటర్ ఫారంఖి ప్రక్రియపై స్థానిక ఓటర్ మహాశయులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా కళాకారుల బృందంతో ప్రదర్శనను ఏర్పాటు చేశారు.ఈ ప్రదర్శన ద్వారా ఓటు హక్కు ప్రాధాన్యతను,ఫారం పూర్తి చేసే విధానాన్ని ప్రజలకు సులభంగా వివరించారు.ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్,బీజేపీ నాయకులు సిరికొండ వరలక్షి ౖ శ్రీనివాస్, వార్డు ఆఫీసర్ మహిపాల్,కళాకారుల బృందం సభ్యులు పరశురామ్ గౌడ్ ,పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.అదేవిధంగా,నీలి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించు కుని లింగంపేట్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా 19 సంవత్స రాల లోపు వయస్సు ఉన్న విద్యార్థులందరికీ నీలి పురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు.పిల్లల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సాగిన ఈ మందుల పంపిణీ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ సిరికొండ వరలక్షి ౖ శ్రీనివాస్ స్వయంగా పాల్గొని విద్యార్థులకు మందులను అందజేశారు.ఈ రెండు కార్యక్రమాల్లోనూ స్థానిక ప్రజలు,పాఠశాల సిబ్బంది చురుగ్గా పాల్గొని విజయవంతం చేశారు.



## సీఎం రేవంత్ రెడ్డి పై పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు

**నేరపూరిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి**

**రోడ్డుపై ధర్నా చేసిన బ్యాలెన్స్ నాయకులు**

**కేసు నమోదు చేయాలని మాజీ మంత్రి టిఆర్ఎస్ రాష్ట ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి డిమాండ్**



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

నేరపూరిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి సోమవారం రాత్రి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడుతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కేటీఆర్, హరీష్ రావు, రైతుల ను ఉద్దేశించి, హింసను ప్రేరేపించేలా, ఆత్మహత్యలకు పురిగొల్పేలా వివాదాస్పద వాఖ్యాలు చేయడం పై నిరసన వ్యక్తం చేస్తూ, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జిల్లా పరిషత్ తొలి మాజీ చైర్పర్సన్ దావా వసంత, కౌన్సిలర్లు, సర్పంచులు, బీ ఆర్ ఎస్ నాయకులతో కలిసి సోమవారం రాత్రి జీవన్ రెడ్డి ఇంటి నుండి ర్యాలీగా వెళ్లి రోడ్డు పై బైటాయించి మెరుపు ధర్నా చేపట్టారు.నేరపూరిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి..సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ లో రేవంత్ రెడ్డి పై ఫిర్యాదు చేశారు. భారతీయ న్యాయ సంహిత చట్ట ప్రకారం రేవంత్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.జీవన్ రెడ్డి మాట్లాడుతూ..కేటీఆర్ స్వయంగా కన్నెపల్లి పంపు హౌస్ సందర్శించి, నీటిని ఎత్తిపోయాలని విన్నవించినా, నిపుణులు విన్నవించినా స్పందించకుండ సీ ఏం నెత్తురు పీల్చే రక్త పిశాచిలా, జలగ లా వ్యవహరిస్తున్నారు.మేడిగడ్డ బ్యారేజ్ కు సంబంధం లేకుండా కన్నెపల్లి పంపు హౌస్ ద్వార నీరు ఎత్తిపోయాలని కోరితే శాంతి భద్రతలు రక్షి ంచే ముఖ్యమంత్రి నెత్తురు చల్లితే పంటలు పండుతాయనడం హింసను ప్రేరేపించే విధముగా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం.వాస్తవాలు వెలికితీస్తుంటే భరించలేక.. ప్రతిపక్ష నాయకుల నెత్తురు చల్లితే పంటలు పండుతాయని అనడం దారుణం.శాంతి భద్రతలు కాపాడాల్సి న సీఎం మా నెత్తురు పరుస్తామని అంటే ఏం చేయాలంటూ నిలదీశారు.ముందస్తుగా అనుమతి తీసుకున్న మా గోడు చెప్పుకునేందుకు పోలీస్ స్టేషన్ కు వస్తె పోలీసులు అందుబాటులో లేకపోవడంతో రోడ్డెక్కల్సిసి వచ్చింది అని జీవన్ రెడ్డి అన్నారు.మేము రోడ్డెక్కే పరిస్తితి రావడానికి సీ ఐ బాధ్యత వహించాలి. పోలీసులు అందర్నీ సమానంగా చూడాలి..ఒక రాజకీయ పార్టీకి వంత పడుతున్నట్టుగా వ్యవహరించవద్దు..శాంతి భద్రతలను కాపాడే ముఖ్యమంత్రి స్వయంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యాఖ్యలు చేశారని, చట్ట ప్రకారం రేవంత్ రెడ్డి పై కేసు నమోదు చేయాలి అని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.మేడి గడ్డ కు సంబంధం లేకుండా కన్నెపల్లి పంపు హౌస్ ద్వార నీటినీ ఎతిపోయవచ్చని, తక్షణమే సాగు నీరు, త్రాగునీరు అందించేందుకు కన్నెపల్లి పంపు హౌస్ నుండి నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు.దావా వసంత మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు.సీఎం హోదాలో ఉన్న వ్యక్తి మాట్లాడే మాటలు ఇవేనా.. సీఎం ఒక వీధి రౌడీల మాట్లాడుతున్నారు అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.పోలాల పై రక్తం చల్లితే పంటలు పండుతాయనడం తీవ్రంగా ఖండిస్తున్నాం.కెసిఆర్ పాలనలో దేశానికి అన్నం పెట్టే రాష్ట్రంగా తీర్చిదిద్దారు.రెండున్నర ఏళ్ళు గడుస్తున్న కుంగిన రెండు పిల్లర్లు మరమతు చేపట్టలేకపోయారు.రైతుల కు నీళ్ల ఇవ్వమంటే.. రక్తం పారీస్తా అంటే నువ్వు రాక్షసుడివా.. ముఖ్యమంత్రి వా అని నిలదీశారు. రేవంత్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జగిత్యాల పట్టణ అధ్యక్షులు ఆయిల్ లేని వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ నాయకులు శీలం ప్రవీణ్ దావసురేషు ఇంకా గంగారెడ్డి గాజుల రాజేందర్ జున్ను రాజేందర్ మోతె గంగాధర్ దుర్గయ్య రఘువీర్ గౌడ్ గుండా మధు తదితరులు పాల్గొన్నారు

# మెట్‌పల్లి పట్టణ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి

**- వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు**



**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:** మెట్‌పల్లి పట్టణ సమగ్ర అభివృద్ధే తన లక్ష్యమని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. సోమవారం పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు కొబ్బరి కాయ కొట్టి భూమిపూజ నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా 13, 14వ వార్డుల్లో సుమారు 500 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ రహదారి 13, 14, 15, 1, 23వ వార్డుల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. ముఖ్యంగా తొమ్మిది కుల సంఘాలకు చెందిన అంత్యక్రియల ఊరేగింపులు ఈ మార్గం ద్వారానే సాగు తుండటంతో, గత 20 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం పట్టణంలోని 1వ వార్డులో బంగారు పెద్దమ్మ తల్లి దేవాలయం, 2వ వార్డులో హనుమాన్ దేవాలయం, 3, 4వ వార్డుల్లో పోచమ్మ తల్లి దేవాలయం, 5వ వార్డులో ఆరపేట శివాలయం, 10వ వార్డులో తహ సిల్దార్ కార్యాలయం, 11వ వార్డులో చిలుకల చిన్నమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేయనున్న మినీ వాటర్ ట్యాంకుల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. అలాగే 1వ వార్డులో ఐమాస్ లైటింగ్‌ను ప్రారంభించారు. 12వ వార్డులోని అర్బన్ కాలనీలో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా అమృత్-2.0 పథకం కింద సుమారు 100 తాగునీటి నల్లా కనెక్షన్లను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ, మెట్‌పల్లి పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలి పారు. ప్రజలకు అవసరమైన రహదారులు, స్వచ్ఛమైన తాగునీటి సౌక ర్యాలు, ఇతర మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రైసుద్దీన్, మున్సిపల్ కౌన్సిలర్లు మాసుల ప్రవీణ్, రెబ్బాస్ మహేష్ యాదవ్, బత్తుల నరేష్, సుమాయతబసుం ముఖీమ్, దొనికెల శిరీష నవీన్, గుడికందుల అజయ్, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైలారపు రాంబాబు, కార్యకర్తలు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం

అందజేసిన బీజేపీ నేత బొడ్ల రమేష్



**మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త :** మెట్‌పల్లి ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో డిప్యూటేషన్‌పై కొనసాగుతున్న వైద్యుడు డా. అమరేశ్వర్ డిప్యూటేషన్‌ను రద్దు చేసి, దీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న మరో వైద్యుడు సామాజిక ఆసుపత్రి సూపరింటెంట్ డా. సాజిద్ అహ్మద్‌ను బదిలీ చేయాలని కోరుతూ బీజేపీ కౌన్సిలర్, మాజీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అంద జేశారు. వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, డా. అమరేశ్వర్ 2011లో మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో విధుల్లో చేరి, అనంతరం జగిత్యాలకు బదిలీ అయినప్పటికీ తిరిగి డిప్యూటేషన్‌పై మెట్‌పల్లిలోనే కొన సాగుతున్నారని తెలిపారు. ఇదే సమయంలో ఆయన మెట్‌పల్లి పట్టణంలో ప్రైవేట్ ఆసుపత్రిని కూడా నిర్వహిస్తున్నారని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రభుత్వ ఆసుపత్రిలోనే దీర్ఘకాలంగా కొనసాగుతున్నారని ఆరోపించారు. అలాగే ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి సూపరింటెంట్ గా విధులు నిర్వహిస్తున్న డా. సాజిద్ అహ్మద్ 2008 నుంచి అదే ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నారని, కోరుట్లలో సొంత ఆసుపత్రి నెలకొల్పి తన సొంత ఆస్పత్రి లో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో భారీ స్థాయిలో బదిలీలు జరిగినప్పటికీ ఈ ఇద్దరు వైద్యులను మాత్రం బదిలీ చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. వైద్యులు విధుల్లో సమయపాలన పాటించడం లేదని, రోగులు, ఆసుపత్రి సిబ్బందితో దురుసుగా వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వ సేవలకు కేటాయించాల్సిన సమయంలో తమ సొంత ఆస్పత్రులలో సేవలు అందిస్తున్నారనే ఆరోపణలు కూడా వినతి పత్రంలో చేశారు. ఈ అంశాలపై సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా డిప్యూటేషన్ కొనసాగుతున్నట్లు తేలితే డా. అమరేశ్వర్ డిప్యూటేషన్‌ను వెంటనే రద్దు చేయడంతో పాటు, డా. సాజిద్ అహ్మద్‌ను కూడా బదిలీ చేసి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను బొడ్ల రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుంకేటి విజయ్, సుంకే అశోక్, బొడ్ల గౌతం, తాళ్లపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ సెగ్మెంట్ స్థాయిలో పరిస్థితుల వల్లే నిర్ణయం

రాజీనామాకు ఎంపీ ధర్మపురి అరవిందే కారణం..!

కుటుంబంలాంటి పార్టీని వీడటం బాధాకరం..

**బీజేపీకి రాజీనామా చేసిన డాక్టర్ రఘు సంచలన వ్యాఖ్యలు**

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : కోరుట్ల నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకుడు, నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ఫైర్బ్రాండ్ డాక్టర్ రఘు భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కారణమని పరోక్షంగా వెల్లడించారు. సోమవారం మెట్‌పల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తన రాజీనామా వెనుక కారణాలను వెల్లడిస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి ఎప్పటికీ రుణపడి ఉంటానని, పార్టీ అప్పగించిన ప్రతి బాధ్యతను సిద్ధాంతాలకు అనుగుణంగా నిర్వర్తించానని తెలిపారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా నిరంతరం కృషి చేశానని చెప్పారు. పార్టీని వీడాల్సి రావడం తనకు కుటుంబాన్ని విడిచిపెట్టినంత బాధ కలిగించిందని పేర్కొన్న ఆయన, పార్టీ జాతీయ నాయకత్వంపై తనకు ఎలాంటి అసంతృప్తి లేదని స్పష్టం చేశారు. అయితే పార్లమెంట్ సెగ్మెంట్ (నిజామాబాద్)స్థాయిలో ఎదురైన కొన్ని పరిస్థితుల కారణంగానే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని వెల్లడించారు. రాజకీయంగా మార్గాలు వేరైనా కార్యకర్తలతో తన అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని డాక్టర్ రఘు అన్నారు. రాజకీయాల్లో తనకు ఎలాంటి గాడ్‌ఫాదర్ లేకపోయినా ప్రజలే అండగా నిలిచారని, వారి ఆశీర్వాదంతోనే మెట్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ 10 స్థానాల్లో విజయం సాధించగలిగిందని గుర్తు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో వచ్చిన విజయం ఒక్క నాయకుడిది కాదని, ప్రతి కార్యకర్త శ్రమ, త్యాగానికి దక్కిన ఫలితమని పేర్కొన్నారు. బీజేపీ జెండాను మెట్‌పల్లి మున్సిపాలిటీలో ఎగరవేయాలనే సంకల్పంతో కార్యకర్తలు అహర్నిశలు శ్రమించారని, వారి సేవలను పార్టీ అధిష్ఠానం గుర్తించాలని కోరారు. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తలతో మాట్లాడే బాధ్యత, వారి అభిప్రాయాలను వినే బాధ్యత నాయకత్వం పై కూడా ఉంటుందని, అయితే ఆ విషయంలో లోటు కనిపించిందని పరోక్షంగా వ్యాఖ్యానించారు. తన రాజకీయ భవిష్యత్తుపై త్వరలోనే కార్యకర్తలతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని డాక్టర్ రఘు తెలిపారు. తన వెంట నడిచిన ఏ కార్యకర్తకూ ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతోనే ప్రతి నిర్ణయం తీసుకుంటున్నానని చెప్పారు. చివరగా, తన వల్ల పార్టీ కుటుంబ సభ్యులకు లేదా కార్యకర్తలకు ఏదైనా ఇబ్బంది కలిగి ఉంటే మనస్ఫూర్తిగా క్షమాపణలు కోరుతున్నానని, కోరుట్ల ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెట్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్, నల్ల వెంకటేశ్, రెండ్ల రాజన్న తదితరులు పాల్గొన్నారు






## నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు

**మండల వైద్యాధికారి అంజిత్ రెడ్డి.**



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** పిల్లల్లో నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు ఉపయోగకరమని మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి అన్నారు. మండలంలోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో సోమవారం జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతంగా నిర్వహించారు. మండలం లోని వెంపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన కార్య క్రమాన్ని గ్రామ సర్పంచ్ గొరుమంతుల ప్రవీణ్ ప్రారంభించగా..వైద్య సిబ్బంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేసారు.మండల వైద్యాధికారి డా. ఎల్లాల అంజిత్ రెడ్డి వెంపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం అమలును పరిశీలించారు.విద్యార్థులకు మాత్రలు సరైన విధానంలో అందిస్తున్న తీరును, రికార్డుల నిర్వహణను, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది సమన్వయాన్ని పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.ఈసందర్భంగా డా. అంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. సంవత్సరానికి రెండుసార్లు నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోవడం ద్వారా పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల సమస్యలు తగ్గి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు దోహదపడుతుందని తెలిపారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని,మండలంలోని అన్ని పాఠశాలల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించ బడిందని, ఆరోగ్య శాఖ,విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఇతర సిబ్బంది సమిష్టి కృషితో కార్యక్రమం సజావుగా పూర్తయిందని ఆయన తెలిపారు.

## మల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యవర్గానికి ఘన సన్మానం

**మల్లాపూర్,ప్రభాతవార్త:** ఇటీవల నూతనంగా ఎన్నికైన మల్లాపూర్ మండల టియూడబ్ల్యూజే (హెచ్ 143) ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యవర్గాన్ని జిల్లా స్పెషల్ బ్రాంచ్ రిటైర్డ్ ఎఎస్ఐ రాజేసుని శ్రీనివాస్ సోమవారం ఘనంగా సన్మానించారు. మల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గ బాధ్యులకు ఆయన శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లా డుతూ.. సమాజంలో ఎదురయ్యే ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. నూతన కార్యవర్గం బాధ్యతాయుతంగా పనిచేస్తూ, జర్నలిజం విలువలను కాపాడాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో143 ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రుద్ర రాంప్రసాద్, ప్రధాన కార్యదర్శి అంజన్న, సెక్రటరీ మోర సతీష్, కోశాధికారి రాజేందర్, సీనియర్ జర్నలిస్టులు చారి, పవన్, ఐజేయు జిల్లా మాజీ ఈసీ మెంబర్ చింతలూరి రంజిత్, ఐజేయు సభ్యులు తోట శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణికి 202 దరఖాస్తుల రాక

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

ప్రజావాణి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు . సోమవారం జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 202 జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్వీకరించారు . సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 14 దరఖాస్తులు వచ్చాయి. సిరిసిల్ల ప్రజావాణికి 10, వేములవాడ ప్రజావాణికి 04 దరఖాస్తులు రాగా, సంబంధిత శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జడ్పీ సీఈఓ వెంకట మాధవరావు రావు, డీఆర్ఓ జయశ్రీ, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యాలయంలో ఉద్యోగులు, సిబ్బందికి ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బీపీ పరీక్షలు చేయించుకున్నారు. సెర్ప్, ఎరిక్సన్ టీపీఏ బీమా సంస్థ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో యశోద హాస్పిటల్స్ మలక్ పేట్ హైదరాబాద్, శరత్ మాక్సీ విజన్, కరీంనగర్ వారి సహకారంతో ఉచిత సమగ్ర వైద్య శిబిరం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఉద్యోగులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జనరల్ ఫిజీషియన్, గుండె, స్త్రీ, నేత్ర వైద్య నిపుణులు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ, డీపీఓ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు

## శివాలయాలకు పోటెత్తిన భక్తజనం

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

పట్టణంలోని శివాలయాలలో సోమవారం ఆరుద్ర నక్షత్రం , మాస శివరాత్రి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. ఆరుద్ర నక్షత్రం, మాస శివరాత్రి ఒకే రోజు రావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని పరమేశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు పాలు, నీరు, తేనె, బిల్వదళాలతో శివలింగానికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణాలు "ఓం నమః శివాయ", "హర హర మహాదేవ" నామస్మరణతో మారుమోగాయి. మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీలు తాగునీరు, క్యూలైన్లు, ప్రసాదాల పంపిణీ వంటి ఏర్పాట్లు చేయగా, పోలీసులు భద్రతా చర్యలు చేపట్టి ట్రాఫిక్‌ను నియంత్రించారు. మాస శివరాత్రి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## ఆల్బెండోజర్ మాత్రలు పంపిణీ


**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని మండలం గజ సింగవరం ప్రాథమిక పాఠశాల లో సోమవారము ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులకు మాత్రలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణ - మన బాధ్యత

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించే ఉద్దేశ్యంతో సిరిసిల్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నీటి సంరక్షణ - మన బాధ్యత సెల్ఫీ పాయింట్‌ను మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించి, భవిష్యత్ తరాల కోసం నీటి వనరులను సంరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ప్రజలు ఈ సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటోలు తీసుకొని, నీటి సంరక్షణ సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు తది



## రేపాకలో యువ రైతు మృతి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములోని రేపాక గ్రామానికి చెందిన యువ రైతు ఆకస్మిక మృతి కుటుంబ సభ్యులను కలచివేసింది. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గొండ్ల శారద మాధవరెడ్డి కుమారుడు చంద్ర శేఖర్ రెడ్డి(25)తన సొంత పొలములో ఉదయాన్నే ట్రాక్టర్ తో దున్నుతున్న సమయములో ఆకస్మాత్తుగా పొలములో కింద పడి పోయినట్లు పోయాడు. అపస్మారక స్థితిలోపొలములో పడి ఉన్న కుమారుణ్ణి చూసిన తన తండ్రి వెంటనే సీపీఆర్ చేసి కాపాడే ప్రయత్నం చేశాడు. అప్పటికే కుమారుడు మృతి చెందడముతో తల్లి దండ్రులుకన్నీటి పర్యంతం అయ్యారు. యువకుని మృతి తెలుసుకున్న గ్రామస్తులు విషాద ములో మునిగిపోయారు

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కాపాడుకోవాలి

**పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు**



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

తెలంగాణలో ఓటర్ల జాబితాను పక్కాగా రూపొందించేందుకు, కొత్త పేర్ల నమోదు మరియు తప్పుల సవరణ కోసం బూత్ లెవెల్ అధికారులు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు అన్నారు . సోమవారం సిరిసిల్లలో పట్టణంలోని పలు వార్డులలో ఎస్ ఐ ఆర్ పై కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుర దేవరాజు అవగాహన కల్పించారు. ప్రతి మనిషికి ఓటు హక్కు అనేది ఎంతో కీలకమైందని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బూత్ లెవెల్ అధికారులకు ప్రజలు సరైన సమాచారం అందించి, ఓటర్ జాబితాలో తమ వివరాలు తప్పులు లేకుండా సరిగ్గా ఉన్నాయో లేదో స్వయంగా సరిచూసుకోవాలని సూచించారు. ఓటర్లకు అవగాహన కల్పించేందుకు మరియు నమోదు ప్రక్రియలో సహాయం చేయడానికి సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి పోలింగ్ బూత్ వద్ద హెల్ప్ డెస్క్‌ల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో బూత్ సూపర్‌వైజర్ బొప్ప దేవయ్య, కౌన్సిలర్ లింగంపల్లి రాజు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రమేష్, శ్రావణ్, సబ్బని వేణు, ఇప్పుల లక్ష్మణ్, బాలరాజు, నాగభూషణం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం గ్రీవెన్స్ డే లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 29 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు

## విద్యార్థులకు నట్టల నివారణ మాత్రలు

**ఇల్లంతకుంట: ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని వాణి నికేతన్ పాఠశాల విద్యార్థులకు సోమవారం నట్టల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు జీవనజ్యోతి మాట్లాడుతూ పిల్లల పొట్టలోనట్టలు ఉండటం వల్ల ఆకలి మందగిస్తుందని సూచించారు. రక్త హీనతగా ఉంటారని పేర్కొన్నారు. నట్టల నివారణ మాత్రలు వేసుకోవడం ద్వారా పిల్లలకు కడుపునొప్పి తగ్గుతుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, పీహెచ్ ఎన్ విమల, హెచ్ ఇ ఓ వెంకటరమణ, హెల్త్ సూపర్వైజర్ జవహర్, ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఏఎన్ఎంలు సుహాసిని, స్వప్న, ఆశా కార్యకర్తలు లక్ష్మీ, అనంతలక్ష్మి లతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల వార్త

## ఘనంగా అజ్మతుల్లా హుస్సేనీ జన్మదిన వేడుకలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మ తుల్లా హుస్సేనీ జన్మదిన వేడుకలు సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ముసుముందు మరింత స్థాయికి ఎదిగి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ మాజీ అధ్యక్షులు సయ్యద్ సాహెబ్, నాయకులు యెల్లె బాలకృష్ణ, సాదత్, దమ్మ శ్రీనివాస్ రెడ్డి, గోపగారి లక్ష్మీనారాయణ, అక్కపల్లి బాలయ్య, బంగ్లా రాజు గౌడ్, జుబేర్, అక్బర్ ఖాన్, జోగు సురేష్, శివంది దేవేందర్, టేకుమల్ల ప్రవీణ్, దేశెట్టి రాజ శేఖర్, శనిగరం శంకర్, అంబటి ఎల్లయ్య, తాజుద్దీన్, లక్కంపల్లిబాబు, ఎర్ర కిషన్ గౌడ్, ఇరిగి పర్శరాములు తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్లను అడ్డుకున్న రైతులు అక్రమ తవ్వకాలు నిలిపి వేయాలని డిమాండ్

**ఇల్లంతకుంట: ప్రభాతవార్త**

మండలంలోని పొత్తూర్ గ్రామ శివారులో మధ్య మానేరు జలాశయం కింద ఉన్న వాగు నుండి ఇసుకను తరలిస్తున్న టిప్పర్లను గ్రామ రైతులు సోమవారం అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ బీఆర్ఎస్ నాయకుడు పట్నం శ్రీనివాస్ మాట్లాడుతూ, పొత్తూర్ గ్రామ వాగులో అక్రమంగా ఇసుక తవ్వకాలు, తరలింపు జరుగుతున్నాయని ఆరోపించారు. దీంతో భూగర్భ జలాలు అడుగంటిపోతుండటంతో గ్రామంలో తాగునీరు, సాగునీటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. అక్రమ ఇసుక తవ్వకాలను సంబంధిత అధికారులు వెంటనే నిలిపివేసి, వాగు పరిసరాలను పరిరక్షించే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోగ్రామ ఉపసర్పంచ్ బండారి నరేష్, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేకపోతే పెట్రోల్ లేదు

**జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



హెల్మెట్ లేకపోతే ద్విచక్ర వాహనాలకు పెట్రోల్ పోయావద్దని పెట్రోల్ బంక్ యజమానులకు జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ సూచించారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే నిబంధనను కఠినతరం చేస్తూ హెల్మెట్ లేకపోతే పెట్రోల్ లేదుఅనే విధానాన్ని ప్రవేశపెట్టారు. సిరిసిల్ల పట్టణంలోని పెట్రోల్ బంక్ యజమానులకు రాతపూర్వక నోటీసులను అందజేశారు. బంక్ యజమానులకు సూచనలు హెల్మెట్ లేకుండా వచ్చే ద్విచక్ర వాహనదారులకు ఎట్టి పరిస్థితుల్లోనూ పెట్రోల్ పోయవద్దని అధికారులు స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో ఈ నిబంధనను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. వాహనదారులకు అవగాహన కల్పించేందుకు ప్రతి పెట్రోల్ బంకులో పోస్టర్లు, ఫ్లెక్సీలను ప్రదర్శించాలని యాజమాన్యాలకు సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోతే కేసులు నమోదు చేసి జరిమానా విధించడమే కాకుండా, వాహనాలను సీజ్ చేస్తామని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఐ వంశీధర్, ఏ ఎం వి ఐ పృథ్వీరాజ్ , ఏ ఎం వి ఐ స్నిగ్ధ యాదవ్ , కానిస్టేబుళ్లు రమ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జాతీయ జల మిషన్ క్యాచ్ ద రైన్ జల ప్రతిజ్ఞ చేసిన అధికారులు**

**ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 87**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు




జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 87 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం నీటిని ఆదా చేయడం మరియు ప్రతి నీటి చుక్కను సేకరించుటకు సహకారం అందిస్తామని జాతీయ జల మిషన్ జల ప్రతిజ్ఞ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ లు, జిల్లా అధికారులుఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి. రాజ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలు వేయాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అర్హులైన విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలు వేయాల నీ కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారుజగిత్యాల పట్టణంలోని ఖిల్లా గడ్డ మైనారిటీ పాఠశాలలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, ఎమ్మెల్యే డా. ఎం. సంజయ్ కుమార్ సంయుక్తంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేసి, నులిపురుగుల వల్ల కలిగే నష్టాలు, నివారణోపాయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ పిల్లల ఆరోగ్య పరిరక్షణలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం ఎంతో కీలకమైనదని స్పష్టం చేశారు. జిల్లాలోని ప్రతి అర్హత కలిగిన విద్యార్థికి ఆల్బెండాజోల్ మాత్ర అందేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని, ఒక్క విద్యార్థి కూడా మిగిలిపోకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే డా. ఎం. సంజయ్ కుమార్ మాట్లాడుతూ, పిల్లల్లో నులిపురుగుల నివారణ ద్వారా రక్తహీనత, పోషకాహార లోపం తగ్గి, వారి శారీరక, మానసిక ఎదుగుదల మెరుగుపడుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆల్బెండాజోల్ మాత్ర తప్పనిసరిగా వేయించేలా సహకరించాలని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి మాట్లాడుతూ, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, సురక్షి తమైన ఆహారం తీసుకోవడం, చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం వంటి అలవాట్ల ద్వారా నులిపురుగుల సమస్యను సులభంగా నివారించవచ్చని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో అర్హులైన పిల్లలందరికీ ఆల్బెండాజోల్ మాత్రలు అందజేస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి సుజాత వివరించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం రోజున ఏదైనా కారణంతో ఈ మాత్ర తీసుకోలేకపోయిన విద్యార్థుల కోసం ఈ నెల 20వ తేదీ నాడు "మాప్అప్ దే" నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సోమవారం పాఠశాలకు హాజరయ్యే ప్రతి అర్హత కలిగిన విద్యార్థికి తప్పనిసరిగా మాత్ర అందజేస్తామని, దీనికి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పూర్తి సహకారం అందించాలని కోరారు. పిల్లల ఆరోగ్యమే దేశ సంపద అని, ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం ప్రతి తల్లితండ్రి తమ పిల్లలకు ఆల్బెండాజోల్ మాత్ర వేయించేలా బాధ్యత తీసుకోవాలని అధికారులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓలు డా. ఎన్. శ్రీనివాస్, డా. ఎం. జైపాల్ రెడ్డి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. బి. నరేందర్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. రాజేందర్, కౌన్సిలర్ అయ్యూబ్ ఖాన్, వైద్యాధికారి డా. సంతోష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ప్రసాద్ ను అభినందించిన ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;..




తెలంగాణ రాష్ట్ర 5వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో గోల్డ్ మెడల్ సాధించిన కానిస్టేబుల్ ప్రసాద్‌ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారుమల్కాజిగిరి కమిషనరేట్ వేదికగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 5వ పోలీస్ స్పోర్ట్స్ మీట్-2026లో జగిత్యాల జిల్లా పోలీసు శాఖకు చెందిన కానిస్టేబుల్ గడ్డం ప్రసాద్ కరాటే పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి అండర్75 కేజీల విభాగంలో ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మెడల్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, కానిస్టేబుల్ గడ్డం ప్రసాద్‌ను ప్రత్యేకంగా అభినందించి, రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి జగిత్యాల జిల్లా పోలీసు శాఖకు గౌరవం తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరుస్తూ ఇతర పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీలలో కూడా విజయాలు సాధించి జిల్లా, రాష్ట్రానికి మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ సైదులు పాల్గొని కానిస్టేబుల్ ప్రసాద్‌ను అభినందించారు.

## సర్పరాజ్ పూర్ లో సీసీ కెమెరాల ప్రారంభం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలోని సర్ప రాజ్ పూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన 12 సిసి కెమెరాలను కోరుట్ల సీఐ కే.లక్ష్మీ ్మనారాయణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో12 కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి సహకరించిన సర్పంచ్ రాజ్ కుమార్, గ్రామస్తులకు, గ్రామ యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. సీసీ కెమెరాలు యొక్క ఉపయోగం దాని ప్రాధాన్యత పై అవగాహన కల్పించినట్లు వివరించారు. కోరుట్ల ఎస్సై ఎం. చిరంజీవి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.




# జగిత్యాల వార్త

## రీ సర్వే, నక్ష పనులు బాధ్యతయుతంగా నిర్వహించాలి

**లైసెన్స్డ్ సర్వేయర్లకు దిశ నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత ఆధ్వర్యంలో సోమవారం లైసెన్స్ సర్వేయర్లకు నక్ష, రీ సర్వే పనులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఎపికైన లైసెన్స్డ్ సర్వేయర్లు 197 మంది చేయవలసిన పనులను సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు నక్ష, రీ సర్వే కార్యక్రమాలలో పాల్గొని విధులు మరియు గౌరవ వేతనాల గురించి వివరించారు. రీ సర్వే మరియు నక్ష సర్వే లలో పాల్గొనని లైసెన్స్డ్ సర్వేయర్లు జూలై 20 లోపు విధులలో హాజరు కానట్లయితే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్, సి సి ఎల్ ఏ ల ఆదేశాల మేరకు లైసెన్సులు తొలగిస్తామని అన్నారు. అందరూ సరైన సమయంలో ప్రభుత్వం నిర్వహించే ముందు ముందు నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొనాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్వే ఏడి కిషన్ ప్రసాద్, లైసెన్సుడు సర్వేయర్లు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి ఒడు బియ్యం సమర్పించిన మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం తిప్పనపేట గ్రామ శివారులో గల ముప్పరపు చెరువు కట్టపై వెలిసిన గంగమ్మ తల్లికి నిర్వహించిన ఒడు బియ్యం కార్యక్రమంలో జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ మిషన్ కాకతీయ పేరుతో చెరువుల పూడిక తీయించి రైతులతో పాటు గంగాపుత్రులకు, ముదిరాజులకు ఎంతో మేలు చేశారని కొనియాడారు. ఉచిత చేప పిల్లల పంపిణీ చేపట్టి మత్స్యకారుల జీవనోపాధికి జీవం పోశారని, అలాగే ఉచిత మోటార్ సైకిళ్లు, మొబైల్ వ్యాన్లు అందించి మార్కెటింగ్ సౌకర్యాన్ని సులభతరం చేశారని గుర్తుచేశారు. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గంగపుత్రులను గంగలో కలిపే ప్రయత్నం చేస్తోందని, కనీసం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని కూడా చేపట్టడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటి వనరులను సరిగ్గా వినియోగించ లేకపోవడం వల్లే భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని, ఈ ప్రభుత్వంలో మళ్లీ పాత రోజుల్లో లాంటి నీటి కష్టాలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయితేనే అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉంటారని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తిప్పనపేట్ సర్పంచ్ దావ తిరుపతి, కౌన్సిలర్ పద్మ సింగరావు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అయిల్నేని వెంకటేశ్వర్ రావు, యూత్ నాయకులు హరీష్, ప్రణయ్, గంగాపుత్ర సంఘం నాయకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# విలేజ్ డైరెక్టరీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి..

**ఆగస్టు10 నుంచి సెప్టెంబర్ 8 వరకు సమగ్ర సర్వేకలెక్టర్ చిత్రా మిశ్రా**

*కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:*

పాపులేషన్ సెన్సస్-2027లో భాగంగా నిర్వహించనున్న విలేజ్ డైరెక్టరీ సర్వేను అత్యంత కచ్చితత్వంతో, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ చిత్రా మిశ్రా, గ్రామపాలన అధికారులు (జీపీఓలు), పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.కరీంనగర్ కలెక్టరేట్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్హెచ్ఆర్డీ) ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో గ్రామపాలన అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు ఇస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ శిక్షణా తరగతులు జూలై 13 నుంచి జూలై 16 వరకు జరగనున్నాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శిక్షణలో మాస్టర్ ట్రైనర్లు వివరించే ప్రతి అంశాన్ని శ్రద్ధగా అవగాహన చేసుకొని, సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేసుకోవాలని సూచించారు. గ్రూప్ డిస్కషన్ తో శిక్షణలో చర్చించిన అంశాలను మరింత లోతుగా అర్థం చేసుకుని, క్షేత్రస్థాయిలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సర్వే నిర్వహించాలని ఆదేశించారు.ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 8 వరకు జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాలు, మున్సిపాలిటీలలో విలేజ్ డైరెక్టరీ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సౌకర్యం, విద్యుత్, ఆస్పత్రులు, డ్రైనేజీ వ్యవస్థ, ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక, మాధ్యమిక విద్యాసంస్థలు, పశువైద్య సేవలు తదితర మౌలిక వసతులతో కూడిన తొమ్మిది సెక్షన్లకు సంబంధించిన సమాచారాన్ని నిర్దిష్ట నమూనాలో సేకరించి పాపులేషన్ సెన్సస్ యాప్లో నమోదు చేయాల్సి ఉంటుందని వివరించారు. సేకరించిన సమాచారాన్ని సంబంధిత 16 మండలాల ఛార్జ్ ఆఫీసర్లు/ తహసీల్దార్లు, మూడు మున్సిపాలిటీల కమిషనర్లు, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పరిశీలించి, అవసరమైన సవరణలు చేసిన అనంతరం పాపులేషన్ సెన్సస్ డిపార్ట్మెంట్ కి పంపిస్తారని పేర్కొన్నారు.అనంతరం రాష్ట్ర సెన్సస్ అధికారులు ధృవీకరించి, పాపులేషన్ సెన్సస్ డిపార్ట్మెంట్, ఢిల్లీకి ఫార్వర్డ్ చేస్తారని తెలిపారు.తుది పరిశీలన అనంతరం ప్రతి జిల్లాకు డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్ (డీసీహెచ్‌బీ) విడుదల చేయబడుతుం దన్నారు.జిల్లాలోని 16 మండలాల నుంచి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక్కో గ్రామ పాలన అధికారి లేదా పంచాయతీ కార్యదర్శితో పాటు మూడు మున్సిపాలిటీలు, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ప్రతినిధులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సమగ్ర, ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ రాందత్తా రెడ్డి, జిల్లా గణాంక అధికారి, అడిషనల్ డిస్ట్రిక్ట్ సెన్సస్ ఆఫీసర్ వెల్డి కిషన్ రావు, రాష్ట్ర సెన్సస్ విభాగానికి చెందిన తిరుపతి, శివప్రసాద్ రెడ్డి, జిల్లా సెన్సస్ విభాగం డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ జ్యోతి,అధికారులు పాల్గొన్నారు...



# అల్ఫోర్స్ విద్యార్థికిఒలంపియాడ్ లో బంగారు పతకం

*కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:*

విద్యార్థులకు తరగతి గదిలో నేర్చుకునేటువంటి విషయాలపట్ల విస్తృతమైన అవగాహన ఉండాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.సోమవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఐటెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు...విద్యార్థులకు వివిధ విషయాలపై విశ్లేషణ కల్పించాలని, వాటి విశిష్టతను తెలియపరచినట్లయితే వారు చాలా శ్రద్ధతో ఏకాగ్రతతో విషయాలను సాధన చేస్తారని,గుర్తుపెట్టుకుంటారని తెలిపారు.. విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే విషయాలపట్ల చక్కటి అవగాహన కల్పిస్తూ పోటీ పరీక్షలలో పాల్గొనేలా ప్రోత్సాహం అందించడమే కాకుండా స్ఫూర్తిదాయకమైన విజయాలను సాధించాలని సూచించారు.జాతీయ స్థాయిలో నిర్వహించినటువంటి ఒలంపియాడ్ పరీక్ష, వార్షిక ప్రణాళికలో భాగంగా ఎన్.సహ్రష్, 9వ తరగతి విద్యార్థి జాతీయ లాజికల్ రీజనింగ్ ఒలంపియాడ్ లో బంగారు పతకంతో పాటు 1000రూపాయల నగదు బహుమతిని గెలుచుకున్నాడని,జి. సహాంష్ 8వ తరగతి ప్రశంసా పత్రం గెలుచుకున్నారని హర్షం వ్యక్తం చేశారు.విజేతలకు పుష్పగుచ్ఛాలను అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించి ఉత్తమమైన స్థానాలలో స్థిరపడాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..




# ముమ్మరంగా ఓటర్ల సవరణ ప్రక్రియ తనిఖీ చేసిన కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

*కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:*

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియ కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ కోతిరాంపూర్, కాపువాడ, ఆదర్శనగర్, వావిలాలపల్లి తదితర ప్రాంతాలలో ఓటర్ల జాబితా సవరణ తీరును తనిఖీ చేసి పరిశీలించారు. బూత్ లెవల్ అధికారులు, సూపర్ వైజర్, మానీటరింగ్ అధికారులను ఎస్ఐఆర్ చేపడుతున్న తీరుతో పాటు ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, ఆన్ లైన్ వివరాల నమోదు, కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితాను పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా, నిర్ధేశిత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎన్యుమరేషన్ ఫారాలను పూరించడం, ఆన్ లైన్ పోర్టల్ నమోదు లో ఎలాంటి తప్పులు లేకుండా బూత్ లెవల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి పొరపాట్లు జరిగినా వాటిని వెంటనే సవరించేలా బిఎల్ఓ లు, సూపర్ వైజర్లు చర్యలు తీస్కోవాలని సూచించారు. ప్రతి రోజు ఒక్కోక్క బిఎల్ఓ 200 ఎన్యుమరేషన్ ఫారాలను సేకరించి... ఆన్ లైన్ పోర్టల్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. నగర ప్రజలు ఎస్ఐఆర్ ప్రక్రియలో బిఎల్ఓ లకు సహకరించాలన్నారు. పూరించిన ఎన్యుమరేషన్ ఫారాలను బిఎల్ఓలకు తిరిగి అందించాలని పిలుపు నిచ్చారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా తగిన జాగ్రత్తలు తీస్కోవాలని బిఎల్ఓ సూపర్ వైజర్లు, మానిటరింగ్ అధికారులను సూచించారు. ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం కార్పొరేటర్లు వైద్యుల అంజన్ కుమార్, సాధవేణి సుజాత శ్రీనివాస్, వార్డు ఆఫీసర్లు, బిఎల్ఓ లు, సూపర్ వైజర్లు, మానిటరింగ్ అధికారులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించండి

*కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:*

ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా,ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణిలో...అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,శ్రీనివాస్ రెడ్డి,డీఆర్ఓ స్వామి,ఆర్డీవో షర్మిల,వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 170 దరఖాస్తులు వచ్చాయి.అందులో అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 59, కరీంనగర్ నగరపాలికకు 50 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.



# కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వరరావుకు గౌరవ డాక్టరేట్

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త*



:తెలంగాణలో పాల ఉత్పత్తిదారుల సాధికారతకు,పాడి పరిశ్రమ అభివృద్ధికి విశేష కృషి చేసిన కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ (కరీంనగర్ డెయిరీ) చైర్మన్ సి.రాజేశ్వరరావుకు అమెరికాలోని మేరీల్యాండ్ స్టేట్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రకటించిందని డెయిరీ యాజమాన్యం ఒక ప్రకటనలో సోమవారం పేర్కొన్నారు...ఈ ప్రతిష్టాత్మక పురస్కార ప్రదానోత్సవం జూలై 19న న్యూఢిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో జరగనుందని తెలిపారు.వ్యవసాయ పట్టభద్రులైన రాజేశ్వరరావు, పాడి పరిశ్రమను రైతులకు ప్రధాన అదనపు ఆదాయ వనరుగా మార్చడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు.ఆయన నాయకత్వంలో 1971లో 12,000 లీటర్ల సామర్థ్యంతో ప్రారంభమైన కరీంనగర్ డెయిరీ, నల్లగొండ గ్రామంలోని మెగా డెయిరీ ద్వారా 3 లక్షల లీటర్ల సామర్థ్యానికి చేరుకుని, తెలంగాణలోనే అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. ఇప్పటికే ఆయన ఐసిఏఆర్ ఖిఉత్తమ రైతుఖి అవార్డుతో పాటు పలు జాతీయ, రాష్ట్ర స్థాయి పురస్కారాలను అందుకున్నారని పేర్కొన్నారు...

# దౌర్జన్యం చేస్తున్న నలుగురి మహిళలపై కలెక్టర్ కు ఫిర్యాదు

*మానకొండూర్, ప్రభాతవార్త:*

మండలంలోని కొండపల్కల గ్రామంలో తమకు పట్టా ఉన్న భూమిపైకి వచ్చి దౌర్జన్యం చేస్తున్న నలుగురు మహిళలపై సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు కొండపల్కలకు చెందిన ఎస్.రజిని తెలిపారు.సోమవారం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ...గ్రామంలో తమకున్న భూమిలో నుండి 0.375 గుంటల భూమిని మా మామ కీ.శే. రామచంద్రం బ్రతికి ఉండగానే ఇదే గ్రామానికి చెందిన పి.సతీష్ అనే వ్యక్తికి విక్రయించాడని తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న పి.సతీష్ ఇంటిపైకి ఆదివారం మా మామ మొదటి భార్య కుమార్తెలు నలుగురు వెళ్లి దౌర్జన్యం చేస్తూ ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు.వేరే చోట ఉన్న భూమిని మరో వ్యక్తికి కౌలుకు ఇవ్వగా అతనిపై కూడా దౌర్జన్యం చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.తమకు ఉన్న పట్టా భూమితో ఎలాంటి సంబంధం లేని వారు తమను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.చిన్న పిల్లలు ఉన్న నన్ను చాలా రోజుల నుండి ఇబ్బందులకు గురి చేస్తున్నారని రజిని ఆవేదన వ్యక్తం చేశారు.నలుగురిపై పోలీస్ కమిషనర్,మానకొండూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తున్నట్లు తెలియజేశారు.వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని రజిని ఫిర్యాదులో కోరారు.




# ట్రాన్స్ పార్మర్ పగులగొట్టి రాగి వైరు చోరి

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

చిగురుమామిడి గ్రామం నుండి బొమ్మనపల్లి గ్రామానికి వెళ్ళే రహదారిలో ఉన్న ఒక 16 కేవిఏ ట్రాన్స్ఫార్మర్ ను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కిందపడవేసి, పగులగొట్టి అందులో ఉన్న రాగి వైరు ను దొంగిలించారు. ఈ విషయం పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని చిగురుమామిడి సెక్షన్ ఏఈ ప్రకాశం తెలిపారు. ఇలాంటి ఘటన లపై ఏదైనా సమాచారం మీకు తెలిసినప్పుడు వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని ఇందుర్తి, చిగురుమామిడి సెక్షన్స్ ఏ ఈ లు తెలుపుతున్నారు.

## కమలాపూర్ లో ఘనంగా జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం

కమలాపూర్: ప్రభాత వార్త.

జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం కమలాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల విభాగంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ పబ్బు సతీష్ , కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. ఎస్. నాగరాజు, కమలాపూర్ మండల ప్రజా



పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబ హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా 2 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. నులిపురుగుల వల్ల పిల్లల ఎదుగుదల, పోషకాహార స్థితి దెబ్బతింటుందని, అందుకే ప్రతి ఒక్కరూ ఈ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం కోసం ప్రభుత్వం చేపడుతున్న ఇలాంటి జాతీయ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, చేతులు కడుక్కునే అలవాటు అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఎంపీడీవో గుండె బాబు మాట్లాడుతూ నులిపురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం వస్తుందని, ఈ మాత్రల వల్ల శారీరక, మానసిక ఎదుగుదల బాగుంటుందని తెలిపారు. వైద్యాధికారి డా. ఎస్. నాగరాజు మాట్లాడుతూ ఈరోజు ఎవరైనా మాత్రలు వేసుకోలేకపోతే జూలై 20వ తేదీన నిర్వహించే "మోప్ అప్ డే" కార్యక్రమంలో తప్పకుండా పాల్గొని మాత్రలు తీసుకోవాలని కోరారు. 100!! లక్ష్య సాధన దిశగా అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయిని బృందం, హెల్త్ సూపర్వైజర్ అమృతమ్మ, స్టాఫ్ నర్సులు మల్లిక, జమున, ఆశా కార్యకర్తలు ప్రేమలత, రేణుక, పాఠశాల సిబ్బంద విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా పిల్లలందరూ వరుసల్లో నిలబడి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకొని, చేతులకు గుర్తుగా సిరా వేసుకున్నారు.

## నులి పురుగు నివారణ మాత్రలు పంపిణీ.....

**విద్యార్థులు ప్రతి ఒక్కరూ నులి పురుగు నివారణ మాత్రలు వేసుకోవాలి.....**

**మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...**

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

విద్యార్థులు ప్రతి ఒక్కరు నులి పురుగు నివారణ మాత్రలు తప్పకుండా వేసుకోవాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అన్నారు. జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్, మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నులిపురుగుల నిర్మూలన మాత్రలు ఆల్బెండజోల్ 44 ప్రభుత్వ పాఠశాలలు 56 అంగన్వాడీ కేంద్రాలు, 17 ప్రైవేట్ పాఠశాలలు, 1ప్రభుత్వ జూనియర్ కళాశాల, 1 ప్రైవేటు జూనియర్ కళాశాల, 1 ప్రభుత్వ డిగ్రీ కళాశాల, 2 ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో పిల్లలకు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్(దిలీప్) పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి లాంచనంగా కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ఆల్బెండజోల్ వేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి పిల్లలకు వివరించారు. మాత్రలు వేసుకోకుండా ఉన్న పిల్లలకు ఈనెల 20 వ తేదీ నాడు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ, మండల విద్యాధికారి ప్రేమలత, కౌన్సిలర్ మాచర్ల రాజు, డాక్టర్ చందన, డాక్టర్ మహోన్నత పటేల్, డాక్టర్ బిందు, డాక్టర్ కార్తీక్, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ సంధ్య, ప్రధానోపాధ్యాయుడు బాదం సురేష్ ,సూపర్వైజర్ సదానందం, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## నీటి సంరక్షణమనభవిష్యత్తు రక్షణ.. మున్సిపల్ కార్యాలయంలో నీటి రక్షణ పై జల ప్రతిజ్ఞ..

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో సోమవారం నీటి రక్షణ పై జల ప్రతిజ్ఞ మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



నీటిని పొదుపుగా వాడతానని, దానిని తెలివిగా ఉపయోగిస్తానని నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను, నీటిని సక్రమంగా వినియోగిస్తానని కూడా నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను, నేను నీటి ప్రతి చుక్కను సంరక్షి స్తాను ఖిజల్ శక్తి అభియాన్" వర్షాన్ని పట్టుకోండిఖి అనే ప్రచారాన్ని ప్రోత్సహించడంలో నా పూర్తి సహకారాన్ని అందిస్తామని ప్రతిజ్ఞ చేసినట్లు తెలిపారు. నీటిని ఒక అమూల్యమైన వనరుగా భావించి, ఆ అవగాహనతోనే దానిని ఉపయోగిస్థానని, నీటిని తెలివిగా ఉపయోగించి, వృధా చేయకుండా ఉండేలా నా కుటుంబ సభ్యులను, స్నేహితులను, పొరుగువారిని ప్రోత్సహిస్తానని ప్రతిజ్ఞ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ గ్రహం మనది, మనమే దీనిని కాపాడి, మన భవిష్యత్తును సురక్షి తం చేసుకోగలము.. కలిసికట్టుగా, మనం జల ఉద్యమాన్ని ఒక ప్రజా ఉద్యమంగా మారుద్దామని ప్రతిజ్ఞ చేసి, పట్టణ ప్రజలు ప్రస్తుత పరిస్థితుల్లో నీరు పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, మేనేజర్ జి రాజిరెడ్డి, టిపివో శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, వార్డు ఆఫీసర్స్, కార్యాలయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తితోనే అసలైన విజయం

**-- హుజురాబాద్‌లో ఘనంగా ముగిసిన స్మారక కబడ్డీ టోర్నమెంట్**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ హైస్కూల్ గ్రౌండ్ వేదికగా నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లా స్థాయి స్మారక కబడ్డీ టోర్నమెంట్ కన్నుల పండుగగా ముగిసింది. కీ.శే. సమ్మయ్య (రణధీర్) సిఐ, కీ.శే. జి. మల్లయ్య, కీ.శే. జి. బాలరాజ్, కీ.శే. జి. మూర్తిల స్మారకార్థం కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. ఈ టోర్నమెంట్‌లో క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకుంటూ, విజయం ఒక జట్టుదే అయినా, క్రీడా స్ఫూర్తి మాత్రం ప్రతి క్రీడాకారుడిదే అనే నినాదాన్ని నిజం చేశారు. తీవ్రమైన పోటీ మధ్య జరిగిన ఫైనల్స్‌లో అశోక్ నగర్ జట్టు ప్రథమ బహుమతిని దక్కించుకోగా, పి.ఎన్. పంతర్స్ కాటారం ద్వితీయ, హుజురాబాద్ క్లబ్ తృతీయ, హుజురాబాద్ సీనియర్స్ నాలుగో బహుమతిని కైవసం చేసుకున్నాయి.

**-- క్రీడా స్ఫూర్తిని చాటాలి... ఏసిపి మాధవి**

బహుమతి ప్రధానోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏసిపి మాధవి మాట్లాడుతూ... కబడ్డీ వంటి మట్టిలో పుట్టిన క్రీడలు యువతలో క్రమశిక్షణను, పట్టుదలను పెంపొందిస్తాయని, గెలుపోటములు సహజం, కానీ క్రీడా స్ఫూర్తితో ఆడి అందరినీ అలరించడం గొప్ప విషయం అన్నారు. ఇలాంటి టోర్నమెంట్లు గ్రామీణ క్రీడాకారులకు మంచి వేదికలు అని కొనియాడారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని విజేతలకు బహుమతులను అందజేసి మాట్లాడుతూ.... నేటి డిజిటల్ యుగంలో యువత క్రీడల వైపు మళ్లడం అభినందనీయం అని, క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాదు, మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఎంతో అవసరం అన్నారు. మన ప్రాంత క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నానని అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిఐ కరుణాకర్, వైస్ చైర్మన్ అంజలి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ స్రవంతి, పలువురు వార్డు కౌన్సిలర్లు, క్రీడాభిమానులు, హుజురాబాద్ పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.






## బాలవికాస ఆధ్వర్యములో ఉచిత వైద్య శిబిరం.....

**210 మందికి వైద్య సేవలు.**

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము పోతిరెడ్డిపల్లి గ్రామము లో సోమవారం బాలవికాస ఆధ్వర్యములో మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా, దీనికి గ్రామ సర్పంచ్ గజ్జెల్ల మొగిల య్య ముఖ్య అతిథిగా హాజరై వైద్యబృందం, ఉప సర్పంచ్ రాపర్తి సంధ్య ,వార్డు సభ్యులు, గ్రామస్థులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్



మాట్లాడుతూ వైద్య చికిత్స కోసం ఆస్పత్రులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో దోహదపడుతా యనీ ఆయన అన్నారు. వైద్యులు భరత్, శ్రీనివాస్, మహిపాల్, గ్రీష్మ మాట్లాడుతూ పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చన్నారు. అంతే కాకుండా కార్బోహైడ్రేట్స్ అధికంగా ఉన్న తెల్లని ఆహారాలను తగ్గించి, రంగు రంగుల ఆహారాన్ని ఎక్కువగా తీసుకొని, తద్వారా వ్యాయామం చేయాలని వారు సూచించారు. బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ ఈ శిబిరంలో వైద్యులు 210 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, 45 వేల ఉచిత మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అంతే కాకుండా 14 కేంద్రాల్లో 180 గ్రామాల్లో ఉంచి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ, రెండు కోట్ల విలువైన మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఎండి దేవేందర్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి సుష్మా, పిఆర్ఓ లు రఫీక్, దుర్గా ప్రసాద్ సిబ్బంది అనిల్ రావు, మహేష్, శ్రావణ్ ,రంజితతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మాత్రల పంపిణీ.

వీణవంక,ప్రభాత వార్త:

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వీణ వంక మండలము చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలోని



పాఠశాలలు, అంగన్వాడీ పిల్లలు 2761 ఉండగా 2512 ఆల్బెండజోల్ మాత్రలు వేయిం చడమైనందని చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సోమ వారం తెలిపారు. ఈ రోజు పాఠశాలకు రాణి పిల్లల కు ఈ నెల 20 తేదీ వరకు ఇచ్చేలా ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

## ప్రహరి గోడ కూల్చివేసిన వ్యక్తులపై కేసు నమోదు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

ప్రహరీ గోడ కూల్చివేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సీఐ సుదగాని రామకృష్ణ గౌడ్ తెలిపారు. జమ్మికుంట పట్టణానికి చెందిన డాక్టర్ ఎస్ తిరుపతయ్య తాను నిర్మించినటువంటి గోడను కందుకూరి వెంకటేశ్వర్లు, మరి కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు తెల్లవారుజామున అందాజా రెండు గంటలకు కూల్చివేశారని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సుధగాని రామకృష్ణ గౌడ్ తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

## పెద్దపల్లి జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రజావాణి దరఖాస్తులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరితో కలిసి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలన్నారు. అంతర్గం మండలం గోలివాడ గ్రామానికి చెందిన కాంపల్లి



పద్మ దరఖాస్తు చేస్తూ తమకు గ్రామ శివారు సర్వేనెంబర్ 243 లో 2 ఎకరాల 1 గుంట భూమి ఉందని, భర్త మరణం అనంతరం ఆ భూమి తన పేరున విరాసిక్ పట్టా మార్పిడి జరిగిందని, దీనిని ఆన్లైన్లో నమోదు చేసి పాస్ పుస్తకం ఇప్పించాలని కోరగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రామగుండం లక్ష్మీపురంకు చెందిన మినుగు పృథ్వీరాజ్ మున్సిపల్ అధికారులు అక్రమంగా తాము ఉంటున్న ఇండ్లని కూల్చే వేశారని, దీనిపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కోరగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ధర్మారం మండలానికి చెందిన నూనె వెంకట నర్సయ్య తనకు బొమ్మరెడ్డి గ్రామ శివారు సర్వేనెంబర్ 168/1 లో 2 ఎకరాల 30 గుంటల భూమి ఉందని, కొందరు తన భూమికి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని చట్టప్రకారం చర్యలు కోరగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆశ్రమాల్లోని చిన్నారులతో ఆనందాన్ని పంచుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

నేటి ఆధునిక సమాజంలో కుటుంబ శుభకార్యాలను ఆడంబరంగా నిర్వహిస్తూ అనవసర ఖర్చులు చేసే బదులు, ఆశ్రమాల్లోని చిన్నారులతో ఆనందాన్ని పంచుకోవడం ఎంతో గొప్ప ఆలోచన అని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి తెలిపారు. ఎన్టీపీసీలో ఏజీఎంగా సేవలందించి ప్రస్తుతం మహారాష్ట్రలోని మోదకు బదిలీపై వెళ్లిన తడక శ్రీనివాస్ ఈ ప్రాంతంపై ఉన్న మమకారంతో తన కుమారుడు మోక్షిత్ 13వ జన్మదిన వేడుకలను స్థానిక తబిత ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని చిన్నారులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో పాటు ఆశ్రమ నిర్వహణ కోసం ఒక క్వింటాల్ బియ్యం, నిత్యావసర సరుకులను



అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి హాజరై మాట్లాడారు. ప్రార్థించే పెదవుల కంటే సహాయం చేసే చేతులు గొప్పవని ఆచరణలో చూపిస్తూ తబిత ఆశ్రమాన్ని నిర్వహిస్తున్న వీరేందర్ నిజంగా అభినందనీయులని అన్నారు. ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ 70 నుంచి 80 మంది అనాథ, నిరుపేద చిన్నారులకు ఆశ్రయం కల్పించడంతో పాటు వారికి విద్యను అందిస్తూ సేవాభావంతో ముందుకు సాగుతున్న వారి సేవలు సమాజానికి ఆదర్శమని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి సానుకూల సందేశం వెళ్లడంతో పాటు సేవాభావాన్ని మరింత పెంపొందించవచ్చని పేర్కొన్నారు. తడక శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కుటుంబంలోని శుభకార్యాన్ని ఆశ్రమంలో నిర్వహించడం ఎంతో సంతోషకరంగా భావిస్తున్నామన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు మా వంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు వీరేందర్, తడక శ్రీనివాస్ కుటుంబ సభ్యులు స్రుజన నక్షత్ర, తోట రవి, మాడ ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్,సంతోష్, తిరుపతి తదితరులున్నారు.

# కూరగాయల సాగుపై రైతులు దృష్టి సారించాలి

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

వాతావరణ మార్పుల నేపథ్యంలో కూరగాయల సాగుపై రైతులు దృష్టి సారించాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాం ప్రసాద్ సూచించారు. సోమవారం పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామంలో కూరగాయల సాగును ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా ఆయన రైతుల పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల నేపథ్యంలో ఎల్నినో ప్రభావం వల్ల వర్షపాతం అనిశ్చితంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు తక్కువ కాలంలో దిగుబడి ఇచ్చే, తక్కువ నీటితో సాగు చేయగల



కూరగాయల పంటలను ఎక్కువగా సాగు చేయాలన్నారు. తక్కువ సాంద్రతతో సాగు చేసే శాశ్వత పంట అయిన ఆయిల్‌పామ్ కూడా రైతులకు మంచి ప్రత్యామ్నాయమని తెలిపారు. చీకురాయి గ్రామానికి చెందిన రైతు చెలుకల రాజు 2.5 ఎకరాల్లో బెండ, అలసంద, సొరకాయ, ఆకుకూరలు సాగు చేసి మంచి ఆదాయం పొందుతున్నందుకు అభినందించారు. కూరగాయల సాగు ద్వారా ప్రతి కోతకు 10000 రూపాయల నుండి 15000 రూపాయల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. టమాట, వంకాయ, బెండ, అలసంద, గోరుచిక్కుడు, అనుములు, బీరకాయ, కాకరకాయ వంటి పంటల్లో 15 నుండి 20 కోతల వరకు దిగుబడి పొందవచ్చని వివరించారు. రాష్ట్ర ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో కూరగాయల సాగుకు నాణ్యమైన మొక్కలు, మల్చింగ్, శాశ్వత పందిళ్లు, గ్రీన్ షేడ్‌నెట్ తదితర అంశాలపై సబ్సిడీ అందిస్తున్నామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి మహేష్, ఉద్యాన విస్తరణ అధికారి రాము పాల్గొన్నారు.

# ఖరీఫ్ లో ఎల్నినో ప్రభావం వల్ల సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

ఖరీఫ్ లో ఎల్నినో ప్రభావం వల్ల సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త బి సతీష్ చంద్ర ఒక ప్రకటనలో సూచించారు. సోమవారం పెద్దపల్లి జిల్లాలో సాధారణ వర్షపాతం 237.4 మిమీ తో పోలిస్తే ప్రస్తుతం 13 శాతం లోటుతో 206.6 మిమీ వర్షపాతం నమోదైనట్లు సీనియర్ శాస్త్రవేత్త బి సతీష్ చంద్ర తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 2 లక్షల ఎకరాల్లో నాట్లు పూర్తయ్యాయని, ఇంకా నాట్లు వేయని రైతులు స్వల్పకాలిక 120 రోజుల రకాలను ఎంచుకుని జూలై 15 లోపు నాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. జూలై 15 తర్వాత నాట్లు వేసే రైతులు తెలంగాణ సోనా ఆరఎన్ఆర్ 15048 రకాన్ని నాటుకోవాలని కోరారు. పత్తి రైతులు జూలై 20 లోపు విత్తన ప్రక్రియను పూర్తి చేయాలని, మట్టిలో తేమను బట్టి విత్తనం వేయాలన్నారు. పత్తిలో బోర్డర్, ఇతర పంటలను అంతర పంటలుగా సాగు చేయడం ద్వారా అదనపు ప్రయోజనం ఉంటుందని చెప్పారు. మొక్కజొన్న 90 నుండి 100 రోజుల స్వల్పకాలిక లేదా 100 నుండి 110 రోజుల మధ్యకాలిక రకాలు అనుకూలమని, జూలై 16 నుండి 31 మధ్య నాట్లు పూర్తి చేయాలన్నారు. ఇతర పంటలు తక్కువ వర్షపాతానికి అనువైన కంది, పెసర, మినుము, అలసందలు, జొన్నలు, సజ్జలు వంటి పంటలను ఎంచుకోవాలని, స్వల్పకాలిక పంటలను సాగు చేయడం ద్వారా నీటి ఎద్దడిని తట్టుకోవచ్చన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు సరైన ప్రణాళికతో పంటలు సాగు చేసి సాగులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు వహించాలని కోరారు.

# పెద్దపల్లి వార్త



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వాహనం ఏర్పాటు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా

మండలంలోని మొట్లపల్లి గ్రామంలో ని ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థుల సౌకర్యార్థం స్థానిక సర్పంచ్ తుల మనోహర్రావు సోమవారం ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు అనిరాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య అందుతుందని ప్రభుత్వ పాఠశాలలో చదివిన పిల్లలకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందనిపాఠశాల అభివృద్ధికి నిరంతరం ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని ప్రభుత్వం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా ఆయన అన్నారు పాఠశాల అభివృద్ధి కోసం అన్ని విధాల కృషి చేస్తానని అన్నారు వాహనాన్ని ఏర్పాటు చేసిన సర్పంచ్ కి గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు

## ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలకు ఆహ్వానం

గోదావరిఖని, ప్రభాతవార్త: .

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో 2026-27 విద్యాసంవత్సరానికి పదో తరగతి (ఎస్ఎస్‌సీ), ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల గోదావరిఖని ప్రిన్సిపాల్ ఎం. సంజీవయ్య తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందులు లేదా ఇతర కారణాలతో మధ్యలో చదువు మానేసిన వారు, తిరిగి విద్యను కొనసాగించాలని కోరుకునే వారికి ఓపెన్ స్కూల్ మంచి అవకాశమని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఉద్యోగులతో పాటు సాధారణ అభ్యర్థులు కూడా అర్హత మేరకు ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల, గోదావరిఖనిని సంప్రదించాలని లేదా 7095678143 నంబర్‌కు ఫోన్ చేయాలని సమన్వయకర్త పేరాల రాజారెడ్డి, ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త రామడుగు రవీందర్ సూచించారు. విద్యను మధ్యలో నిలిపివేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## జీడీకే1 సీఎస్‌పీలో పిట్ కమిటీ ఏర్పాటు

గోదావరిఖని ,ప్రభాత వార్త:



..........ఆర్జీ1 ఏరియాలోని జీడీకే1 సీఎస్‌పీలో కార్మికుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకు సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ పిట్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఆర్జీ1 ఏరియాలోని జీడీకే1 సీఎస్‌పీ డిప్యూటీ జనరల్ మేనేజర్‌కు యూనియన్ ప్రతినిధులు లేఖ అందజేశారు. యూనియన్ వర్కింగ్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు పిట్ కమిటీని ఏర్పాటు చేసినట్లు లేఖలో పేర్కొన్నారు. కమిటీ వెంటనే అమలులోకి వస్తుందని, గని పరిధిలో కార్మికులు ఎదుర్కొంటున్న రోజువారీ సమస్యలు, భద్రత, పని పరిస్థితులు, సంక్షేమానికి సంబంధించిన అంశాలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తుందని తెలిపారు. పిట్ కమిటీ కార్యదర్శిగా వెల్డర్ విభాగానికి చెందిన పి. మురళిని నియమించినట్లు వెల్లడించారు. కార్మికులకు యాజమాన్యానికి మధ్య సమన్వయ వేదికగా కమిటీ పనిచేస్తుందని, కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని యూనియన్ పేర్కొంది. యాజమాన్యం కమిటీని గుర్తించి అవసరమైన సహకారం అందించాలని లేఖలో విజ్ఞప్తి చేసినట్లు సమాచారం.

## జాతీయ నులిపురుగుల దినోత్సవం

జూలపల్లి,ప్రభాతవార్త:

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో,ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలో,కళాశాలలో 1 నుండి 19 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలు మింగించడం జరిగింది.అనారోగ్య కారణాలతో సోమవారం రోజున మాత్రలు వేసుకొని పిల్లలకు,ఆరోగ్యంగా కోలుకున్న తర్వాత (20.07.2026) రోజున అల్బెండజోల్ మాత్రలు మింగించడం జరుగుతుందని మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి తెలిపారు.

# మహిళల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

**అసెంబ్లీ దళిత కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం**

గంగాధర,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ మహిళల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని అసెంబ్లీ దళిత కమిటీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం గంగాధర క్యాంపు కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గంగాధర మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా చిరుత మంగను నియమిస్తూ జారీ చేసిన నియామక పత్రాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష ్యంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మహిళలను చైతన్యవంతం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షించే విధంగా కృషి చేయాలని మంగను కోరారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచన మేరకు గంగాధర మండల కేంద్రానికి చెందిన చిరుత మంగను మహిళా కాంగ్రెస్ పార్టీ కమిటీ గంగాధర మండల అధ్యక్షురాలిగా నియమిస్తూ మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న ఉత్తర్వులు జారీ చేశామని తెలిపారు. మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా తనకు అవకాశం కల్పించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు, మహిళా కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంత్రి మహేందర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి మహేందర్, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పురుమల్ల మనోహర్, మాజీ జెడ్పిటిసి సత్తు కనకయ్య, సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు ముద్దం నగేష్, సర్పంచ్ లు రేండ్ల శ్రీనివాస్, లింగాల లింగయ్య, పడాల రాజన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుజ్జుల బాపు రెడ్డి, పడితపల్లి కిషన్, కంకణాల రాజ గోపాల్ రెడ్డి, కర్ర బాపు రెడ్డి, రాచమల్ల భాస్కర్, మేర్గ కొండయ్య, తోట సంధ్య, పిల్లి మహేష్, సాయిని ఐలయ్య, తాళ్ల శ్రీనివాస్, తాళ్ల సురేష్, సంపత్, దాతు అంజి కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## చొప్పదండి వార్త



## మహా శైవాక్షయోగం పర్వదినం

**కిటకిటలాడిన శివాలయాలు**

చొప్పదండి,ప్రభాతవార్త:



మహా శైవాక్షయోగం పర్వదినం పురస్కరించుకొని సోమవారం చొప్పదండి మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ మేరకు పట్టణంలోని పురాతన క్షేత్రమైన శివకేశవ ఆలయంలో పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో క్యూ లైన్ లలో దర్శనం కోసం బారులు తీరారు. భక్తులు అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. పూజారులతోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ కు మరికొంత సమయమివ్వాలి

**మాజీ ఎమ్మెల్యే రవి శంకర్**

రామడుగు, ప్రభాతవార్త



ఎస్ ఐ ఆర్ పై ప్రజల్లో ఇప్పుడిప్పుడే అవగాహనా వస్తున్నందున మరికొంత సమయం ఇవ్వాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ అన్నారు. సోమవారం నాడు మండలం లోని గోపాల్ రావు పేట గ్రామంలో ఎస్ ఐ ఆర్ పై బి ఎల్ వో లను కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా రవి శంకర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ పైన ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని ,గ్రామంలో ఏదైనా ఓటర్ల వివరాలు, ఇతర ఇబ్బందులు ఉంటే తమ పార్టీ తరఫున నియమించుకున్న బిఎల్ఎ,బిఎల్ ఓ వాళ్లను సమన్వయం చేసుకొని ఏ ఒక్క ప్రజల ఓటు కూడా పోకుండా తొందరగా ఆన్లైన్ పూర్తి చేయాలని గ్రామ కార్యదర్శి, బిఎల్ఓ లకు సూచించారు. వారి వెంట పార్టీ నాయకులు పాల్గొన్నారు

## మహా శైవాక్షయోగం... ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పూజలు

చొప్పదండి,ప్రభాతవార్త:



వంద సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా శైవాక్షయోగం పర్వదినం సోమవారం రోజు అసెంబ్లీ దళిత కమిటీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరమేశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ముందుకు సాగాలని, చొప్పదండి నియోజకవర్గం ప్రజలు మరింత అభివృద్ధి చెందాలని, రైతులు, యువత, ప్రతి కుటుంబం అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆ పరమేశ్వరుని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణతో పిల్లలకు ఆరోగ్యకరమైన జీవితం

రామడుగు, ప్రభాతవార్త :



పిల్లలలో నులిపురుగుల నివారణతో ఆరోగ్యకరమైన జీవితం పొందుతారని శనగర్ సర్పంచ్ శైలజ అన్నారు.జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని శనగర్ గ్రామంలో ఏర్పాటుచేసిన నులిపురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 1నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ నులిపురుగుల మాత్రలు తప్పకుండా తీసుకోవాలని కోరారు. పిల్లల్లో నులిపురుగుల నివారణతో శక్తి పెరుగుతుందని రక్తహీనత తగ్గుతుందని ఆరోగ్యకరమైన పిల్లలతో ఆరోగ్యకరమైన దేశం తయారవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గు నుకొండ శైలజ, ఉప సర్పంచ్ చిరుత అంజయ్య, పంచాయతీ కార్యదర్శి పొన్నం మధుసూదన్, ఏఎన్ఎం ప్రమీల పాఠశాల ఉపాధ్యాయులు శ్రీలత, ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణం పై ఎల్ నినో ప్రభావం తీవ్రతరం

**రైతులు జాగ్రత్తగా వ్యవహరించాలి**

**మండల వ్యవసాయ అధికారి మమత**

చొప్పదండి,ప్రభాతవార్త:



ఎల్ నినో ప్రభావం వాళ్ల వాతావరణ పరిస్థితులు దుర్భరంగా మారి వర్షాలు పడే పరిస్థితి కనిపించడం లేదని, ఈ పరిస్థితుల్లో రైతులు జాగ్రత్తలు తీసుకొని ముందుకు సాగాలని చొప్పదండి మండల వ్యవసాయ అధికారి మమత కోరారు. ఈ మేరకు సోమవారం చొప్పదండి మండలంలో ని వెదురుగట్ట, రాగంపేట, గుమ్లాపూర్, కాట్నేపల్లి గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మమత మాట్లాడుతు ఎల్నినో ప్రభావం వలన మండలంలో సాధారణ వర్షపాతం కంటే తక్కువగా వర్షపాతం నమోదైనది కావున రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఎల్నినో ప్రభావం వలన వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉంది. అధిక ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉందని నేలలో తేమ తగ్గే అవకాశం చెరువులలో, బావులలో, బోర్లలో నీటి నిలువలు తగ్గి పంటలు ఎదుగుదల మందగించి దిగుబడి తగ్గే అవకాశం ఉందని రైతులకు తెలియజేసారు.రైతులు తీసుకోవాల్సి న జాగ్రత్తలు వివరిస్తూవరిని కేవలం, పంటకు సరిపడా నీటిపారుదల సౌకర్యం ఉన్న భూముల్లోనే సాగు చేయాలి అని తెలిపారు. వర్షాధార ప్రాంతాల్లో తక్కువ నీటితో పెరిగే స్వల్పకాలిక పంటలైన మొక్కజొన్న, ఆగస్ట్ 1 నుంచి 15 వరకు వేయదగిన పంటలు కంది, అలసంద, ఉలవలు, నువ్వులు పంటలు వేసుకోవాలన్నారు. నేలలో నీటి పొదుపు పద్ధతులు ఉపయోగించాలని, నీటి ఎద్దడిని తట్టుకుని తక్కువ కాలంలో కోతకు వచ్చే పంటలు ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశం లో మండల వ్యవసాయ అధికారి మమత, ఎ ఇ ఒ లు రమ్య జ్యోత్స్న, కవిత, సంపత్, భావన, యోగేశ్వర్, అధికారులు, వెదురుగట్ట సర్పంచ్ శ్రీనివాస్, మంగళంపల్లి సర్పంచ్ శారద, ఉపసర్పంచ్ ఏవన్ రెడ్డి, రాగంపేట సర్పంచ్ మామిడి రాజేశం, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వంద పడకల ఆస్పత్రి వద్ద ఆటో స్టాండ్ పై వినతి

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలోని బీసీ కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన వంద పడకల ఆసుపత్రి వద్ద ఆటో స్టాండ్ కు అనుమతిని వ్వాలంటు సోమవారం చొప్పదండి మునిసిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ లకు ఆటో కార్మికులు వినతి పత్రం అందించారు. వంద పడకల ఆస్పత్రి ప్రారంభిస్తే ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున, దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు ఆటోలో ఆస్పత్రికి వచ్చే అవకాశం ఉన్నందున, ప్రజల సౌకర్యార్థం ఆటో కార్మికుల కొరకు ఆటో స్టాండ్ కేటాయించాలని కార్మికులు చైర్ పర్సన్ సరితను కోరారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సరిత మాట్లాడుతూ ఆసుపత్రి ప్రారంభించి సమయంలో ఆటో స్టాండ్ కేటాయించేందుకు పరిశీలిస్తామని పేర్కొన్నారు. ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడశ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శైవ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు, వేదపండితులు శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు, అనంతరం సదస్యం ఏకాంతముగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, సమృద్ధి కోసం ప్రత్యేక పూజలు చేశారు. ఆరుద్ర నక్షత్రం పరమశివునికి అత్యంత ప్రీతికరమైన నక్షత్రంగా మరియు జన్మ నక్షత్రంగా భావిస్తారు. ఈ రోజున మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రుద్రపారాయణం, శివార్చన నిర్వహిస్తే



ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సకల శుభఫలితాలు లభిస్తాయని శైవాగమ శాస్త్రాలు పేర్కొంటున్నాయి. సోమవారం, ఆరుద్ర నక్షత్రం, చతుర్థశి ఒకే రోజు రావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తరించారు. ఇదిలా ఉండగా, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కూడా సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. స్వామివారికి 266 అభిషేకాలు నిర్వహించగా, 3,509 మంది భక్తులు కోడె మొక్కులు సమర్పించారు. ముఖ్యంగా ఆరుద్ర నక్షత్రం సందర్భంగా అభిషేక సేవలకు అపూర్వ స్పందన లభించింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒకే రోజులో 266 అభిషేక టికెట్లు నమోదవడం విశేషంగా నిలిచింది. ఇది శ్రీ భీమేశ్వర స్వామివారిపై భక్తులకున్న అపారమైన విశ్వాసానికి నిదర్శనంగా ఆలయ వర్గాలు పేర్కొన్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసి దర్శనాలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు. ఆరుద్ర నక్షత్రం, సోమవారం యోగం సందర్భంగా వేములవాడ క్షేత్రం శివనామస్మరణతో మారుమోగగా, భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భీమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఆలయ ఉద్యోగులు బాధ్యత, క్రమశిక్షణ కలిగి విధులు నిర్వహించాలి

**వేములవాడ, ప్రభాతవార్త**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో తెలంగాణ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలోని స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ నిర్వహిస్తున్న మూడు రోజుల "దేవాలయ సంస్కృతి - శైవాగమం - పరిపాలన" శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమం జూలై 13 నుంచి 15, 2026 వరకు నిర్వహించబడనుంది. కార్యక్రమానికి సీటా డైరెక్టర్ డా. చిలకపాటి విజయ రాఘవాచార్యులు ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. విజయ రాఘవాచార్యులు మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ నియమ నిబంధనలు, ఉద్యోగుల విధులు, బాధ్యతలు, క్రమశిక్షణ, ఆలయ పరిపాలనలో పాటించాల్సిన విధానాలను వివరించారు. అలాగే శైవాగమ శాస్త్రాల ప్రాముఖ్యత, ఆలయ సంప్రదాయాలు, ఆగమ విధానాల ప్రకారం దేవాలయ నిర్వహణ, పూజా విధానాల విశిష్టతపై సమగ్ర అవగాహన కల్పించారు. గత 15 సంవత్సరాలకు పైగా తిరుమల తిరుపతి



దేవస్థానం లో సేవలందించిన అనుభవంతో ఆలయ పరిపాలనలో అనుసరించాల్సిన ఉత్తమ విధానాలను ఉద్యోగులతో పంచుకున్నారు. శిక్షణ కార్యక్రమం తొలి రోజు షెడ్యూల్ ఉదయం 10:30 నుంచి 10:45 గంటల వరకు నమోదు మరియు పరిచయ కార్యక్రమం నిర్వహించారు. తదుపరి ఉదయం 10:45 నుంచి మధ్యాహ్నం 1:15 గంటల వరకు "గ్బి ద్బ్బు - ట్బ్బు ట్బ్బు గ్బ్బ్యు ఛ శ్బ్బు" ఆలయాల సంస్కృతి శివ ఆగమ శాస్త్రం పై శ్రీశైలం దేవస్థానానికి చెందిన కె.వి. సత్య బ్రహ్మచార్య శిక్షణ అందించారు. ఈ సందర్భంగా శైవాగమ సిద్ధాంతాలు, ఆచరణ విధానాలు, ఆలయ సంస్కృతి విశిష్టత, ఆగమ శాస్త్రాల ప్రాముఖ్యతపై ఉద్యోగులకు సమగ్రంగా వివరించారు. మధ్యాహ్నం 2:15 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఆలయ అంశంపై స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రధాన స్థపతి డి.ఎన్.వి. ప్రసాద్ ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.



ఆలయ నిర్మాణ శిల్పకళ, గర్భగృహ నిర్మాణ విశిష్టత, శిల్పశాస్త్రం, భారతీయ దేవాలయ వాస్తు సంప్రదాయాలపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో ఎల్. రమాదేవి మాట్లాడుతూ, ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఆలయ ఉద్యోగుల్లో సేవాభావం, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పరిపాలనా నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎన్. సుప్రియ , వేములవాడ డిప్యూటీ ఈవో నవీన్ కుమార్, ఈఈ రాజేష్, ఆలయ అర్చకులు, వేద పండితులు, వివిధ విభాగాల అధికారులు, ఆలయ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేషన్.. పరేషాన్ మొరాయిస్తున్న ఈపాస్ మిషన్లు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**

మండలంలోని కనగర్తితో పాటు అన్ని గ్రామాల్లో రేషన్ దుకాణాల వద్ద ఈపాస్ మిషిన్లు, సర్వర్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత వారం రోజులుగా ఈ పాస్ మిషిన్లు సక్రమంగా పనిచేయకపోవడంతో అర్హులైన లబ్ధిదారులకు రేషన్ బియ్యం అందడం లేదు. రేషన్ దుకాణాలకు వెళ్లే ప్రజలు గంటల తరబడి ఎదురుచూసినా సర్వర్ డౌన్ కారణంగా నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఈ నెల 1వ తేదీ నుంచే రేషన్ దుకాణాలకు బియ్యం చేరినప్పటికీ, ఈపాస్ మిషిన్లు సరిగా పనిచేయకపోవడంతో పంపిణీ ప్రక్రియ నిలిచిపోయింది. వేలిముద్రలు నమోదు కాకపోవడం, సర్వర్‌తో కనెక్టివిటీ లేకపోవడం, లావాదేవీలు మధ్యలో నిలిచిపోవడం వంటి సమస్యలతో డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు ప్రయత్నించినా ప్రయోజనం లేకపోవడంతో లబ్ధిదారులను తిరిగి రావాలని చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.



రేషన్ బియ్యంపైనే ఆధారపడే నిరుపేద కుటుంబాలు, వృద్ధులు, దివ్యాంగులు, రోజువారీ కూలీలు ఎక్కువగా నష్టపోతున్నారు. పనులు మానుకుని రేషన్ దుకాణాలకు వచ్చినా బియ్యం అందకపోవడంతో సమయం, డబ్బు రెండూ వృథా అవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు రెండు, మూడు రోజులుగా వరుసగా వచ్చినా ఖాళీ చేతులతోనే వెనుదిరవాల్సిన దుస్థితి నెలకొంది. మరోవైపు డీలర్లు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దుకాణాలు తెరిచి ఉంచినా సర్వర్ పనిచేయకపోవడంతో పంపిణీ చేయలేక ప్రజలతో మాటలుప డాల్సి వస్తుందోని చెపుతున్నారు. సాంకేతిక సమస్య తమ చేతుల్లో లేదని చెప్పినా లబ్ధిదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారని డీలర్లు వాపోతున్నారు. సర్వర్ సమస్యపై పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటికీ శాశ్వత పరిష్కారం లభించలేదని సమాచారం. వారం రోజులుగా సమస్య కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా సివిల్ సప్లై అధికారులు, జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ స్పందించి సాంకేతిక సమస్యను పరిష్కరించి పేదలకు బియ్యం అందిలా చూడాలని కోరుతున్నారు.

వేములవాడ వార్త

## ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలి: ఆది

**వేములవాడ టౌన్, ప్రభాతవా**



జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా వేములవాడ పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల బాలికల గురుకుల పాఠశాలలో నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై విద్యార్థులకు నులి పురుగు నివారణకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యం అని ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలనేదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని,.ప్రతి సంవత్సరం రెండు సార్లు నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ చేస్తున్నమని అన్నారుఇటీవల పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం,14 సంవత్సరాలు ఉన్న బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ వేయడం జరిగిందనీ అన్నారు గురుకుల పాఠశాలల్లో డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందనీ,మెనూ ప్రకారం చక్కటి నాణ్యమైన భోజనం విద్యార్థుల అందజేస్తున్నమని,రానున్న రోజుల్లో వేములవాడ నియోజకవర్గ పరిధిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తరగతులు ప్రారంభం కానున్నాయనీ గ్రామీణ ప్రాంత వాతావరణం విద్యార్థులకు దూరం చేయకుండా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నమని, విద్యార్థులు తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కంరాజు , కౌన్సిలర్లు పాల్గొన్నారు

## లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

**రుద్రంగి ప్రభాత వార్త :**



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన పలువురు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన 14 మంది లబ్ధిదారులకు రూ. 5 లక్షల 40 వేల సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా వాటిని సోమవారం సర్పంచ్ గండి నారాయణ, ఏఎంసీ చెర్మెన్ చెలుకల తిరుపతి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నిరుపేదలు సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆపదలో ఉన్నవారికి అండగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిలిచారని, ఆయనకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం శ్రీనివాస్, పల్లి గంగాదర్, దయ్యాల శ్రీనివాస్, శీలం మీనయ్య తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలు కేసుల పురోగతి పై చర్చ

**రుద్రంగి ప్రభాత వార్త :**

రుద్రంగి మండల పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం పోలీస్ సిబ్బందితో కలిసి ప్రత్యేక క్రైమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతలు, కేసుల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. స్టేషన్ పరిధిలో నమోదైన వివిధ కేసుల పురోగతిని, ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, బాధితులకు త్వరగా న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామాల్లో రాత్రి వేళల్లో దొంగతనాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా రాత్రి గస్తీని మరియు పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని, ప్రజలతో మమేకమవుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అవలంబించాలని సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో రుద్రంగి, చందుర్తి, కొనరావుపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు ఉన్నతాధికారులు పాల్గొని, శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు.

# సింగిరెడ్డిపల్లెలో తాత్కాలిక పాఠశాల ఏర్పాటు చేయాలి.

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి భూనిర్వాసిత గ్రామమైన రామగిరి మండలం లోని సింగిరెడ్డిపల్లె నూతన కాలనీలో తాత్కాలికంగా పాఠశాల ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యను పరిష్కరించాలని బీఆర్ఎస్ జల్లారం గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలువాక సతీష్ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. సింగిరెడ్డిపల్లె సింగరేణి బొగ్గు విస్తరణలో నిర్వాసిత గ్రామంగా మారిందని, గ్రామస్థులు తమ ఇళ్లు, వ్యవసాయ భూములు కోల్పోయి సమీపంలోనే నూతన గృహాలు నిర్మించుకుని నివసిస్తున్నా రని ఆయన తెలిపారు. ప్రస్తుతం పాత ఎంపీపీఎస్ పాఠశాల



భవనం బాగానే ఉన్నప్పటికీ, చుట్టూ చెట్లు పెరిగి పాముల బెడద ఉండటం, పరిసరాల్లో నివాసాలు లేకపోవడం వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల కారణంగా సుమారు 20 నుంచి 30 మంది విద్యార్థులు రెండు కిలోమీటర్ల దూరంలోని చందనాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పాఠశాలకు నడుచుకుంటూ వెళ్లి చదువుకోవాల్సి వస్తోందన్నారు. వర్షాకాలం, ఎండాకాలం, చలికాలంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రధాన రహదారిపై నడిచి వెళ్లాల్సి రావడంతో భారీ వాహనాల వల్ల ప్రమాదాల ముప్పు కూడా ఉందని వివరించారు. అందువల్ల సింగిరెడ్డిపల్లె నూతన కాలనీలో కొత్త ఎంపీపీఎస్ పాఠశాల భవనాన్ని మంజూరు చేయడంతో పాటు, అప్పటి వరకు తాత్కాలికంగా ఒక ఇంటిని అద్దెకు తీసుకుని అక్కడే విద్యాబోధన నిర్వహించేలా చర్యలు తీసుకుని విద్యార్థుల సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రంలో ఎలువాక సతీష్ పేర్కొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ

మంథని ప్రభాతవార్త:



విద్యార్థులు చిన్నారులు ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చ హా వ హ తుంన్నా య ం ని మున్సిపల్ ఛైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అల్బెండజోల్ మాత్రలను అయన విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ పాఠశాలల్లో ఉన్న సదుపాయాలు, మధ్యాహ్న భోజన నాణ్యత తదితర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. బాలికల పాఠశాలలో ఉన్న పెద్ద చెట్టు కొమ్మలు విరిగే ప్రమాదం ఉందని ఉపాధ్యాయులు తెలియజేయగా, ఆ చెట్టును తక్షణమే తొలగించే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదిగేలా అన్ని విధాల చర్యలు తీసుకోవాలని ఛైర్మన్ సూచించారు. అలాగే మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మున్సిపల్ ఛైర్మన్ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మారూపాక నిహారిక ప్రజాప్రతినిధులు జంబోజు సమ్మయ్య, లైశెట్టి రాజు, ప్రభుత్వ బాలుర పాఠశాల హెడ్ మాస్టర్ సురేష్, ప్రభుత్వ బాలికల పాఠశాల హెడ్ మాస్టర్ ఎస్. సుమలత, భరత్ రెడ్డి, కొమురోజు శ్రీనివాస్ , పాల్గొన్నారు.

## క్రీడాకారులకు అవగాహన కార్యక్రమం

మంథని ప్రభాతవార్త:



తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ హైదరాబాద్ అద్వర్యంలో దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి అధేశాలతో విద్యార్థులు క్రీడాకారులకు క్రీడలు వ్యాయామ పద్ధతుల పైన అవగాహన కల్పించారు. సోమవారం మంథని పట్టణంలో జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా విశాల్ బాస్కెట్‌బాల్ కోచ్, రహీం ఫుట్‌బాల్ కోచ్, తిరుపతి స్విమ్మింగ్ కోచ్, రాహుల్ ఫిజియో, అభిషేక్ సీనియర్ ఆటగాడు, వీరూ ప్లేయర్స్ కి వార్మప్, కూలింగ్ వ్యాయామాల పైనా, ప్లేయర్స్ కి గాయాలు కాకుండా విధాంగా వ్యాయామం ఏవిధంగా చేయాలో వివారించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి సురేష్, పీడీ జిల్లా ఆర్చరీ అసోసియేషన్ కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిరంతర కృషి

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో నిరంతరం ఐఎన్టీయూసీ కృషి చేస్తుందని ఐఎన్టియుసి ఆర్ జి త్రీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఓసిపి 1,సైట్ ఆఫీసు వద్ద గేట్ మీటింగ్ నిర్వహించారు. ఆర్ జి 3 ఏపీఏ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి ప్రసంగించారు. తాడిచర్ల-2 బ్లాక్ కేటాయింపు, కార్పొరేట్ మెడికల్ బోర్డు ఏర్పాటు, మారుపేర్ల సమస్యల పరిష్కారం వంటి కార్మికుల కీలక సమస్యలపై సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, మినిమం వేజెస్ బోర్డు అడ్వై జరీ కమిటీ ఛైర్మన్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారంతో నిరంతరం కృషి కొనసాగుతోందని తెలిపారు. ఆర్ జి త్రీ లో ఐఎన్టియుసి విజయం అనంతరం రోడ్లు, డ్రైనేజీలు, వర్క్‌షాప్ షెడ్లు, రెస్ట్ హాల్స్, క్యాంటీన్లు, మహిళా కార్మికులకు అవసరమైన సౌకర్యాల కల్పన వంటి పలు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పనులు చేపట్టినట్లు తెలిపారు.

## చిన్నారులకు నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త:

హరిపురం గ్రామంలో గల ప్రీ ప్రైమరీ స్కూల్లో చిన్నారులకు నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ మెంగని సమత తిరుపతి హాజరై చిన్నారులకు నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అంగన్‌వాడీ పిల్లలకు యనిఫాంలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శ్రీపెల్లి సరోజన, ఆశ వర్కర్ జ్యోత్స్న, అంగన్వాడీ ఆయా అనుష, చిన్నారుల తల్లిదండ్రులున్నారు.

## పిజి సి ఆర్ టి (నర్సింగ్) బోధించేందుకు దరఖాస్తుల ఆహ్వానం

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజిబివి)లో పిజి సి ఆర్ టి (నర్సింగ్) ఇంటర్మీడియట్ విద్యార్థినీలకు మహిళా అధ్యాపకురాలుగా బోధించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కెజిబివి స్పెషల్ ఆఫీసర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఈ నెల 13 నుంచి 15 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. బీఎస్సీ (నర్సింగ్) విద్యార్హత, బోధనలో 5 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని తెలిపారు.

## నాణ్యమైన విద్యుత్ అందేలా చర్యలు చేపట్టాలి

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం ఆదివారం పేట రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అలాగే నూతన ట్రాన్స్ఫర్ మంజూరు చేయాలని మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్ అన్నారు. గ్రామ హరిజన ఎస్సీ చిన్న కారు రైతులు గత 35 సంవత్సరాలుగా వారికున్న భూమి ఆదివారంపేట శివారులోని గల భూమికి కరెంటు లేక చాలా ఇబ్బంది పడుతున్నారనీ అందుకోసం 40 కె వి ట్రాన్స్ఫార్మర్ను మంజూరు చేయలని మంథని డివిజన్ ఎలక్ట్రిక్ ఇంజనీర్ ప్రభాకర్ కు సోమవారం వినతి పత్రం అం దజేశారు. వ్యవసాయ మోటార్ల కరెంటు గంట గంటకు ట్రిప్ అవ్వడం వల్ల మోటార్లు కాలిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోయే ఆస్కారం ఉందని అసలే వర్షాలు లేక ఇబ్బంది పడుతున్నా రైతులకు విద్యుత్తు సమస్యగా మారిందని నాణ్యమైన విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆయన వెంట రైతులు చింతల శ్రీనివాస్ రెడ్డి, కన్నూరి అంకుస్, దుర్గయ్య, శంకరయ్య ,రాజయ్య, ఓదేలు, పర్వతాలు, ఇల్లందుల సది తదితరులున్నారు.

## బిట్టుపల్లి పాఠశాలలో నూలి పురుగు నివారణ దినోత్సవం

మంథని రూరల్ ప్రభాతవార్త:

జాతీయ నూలి పురుగు నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం మంథని మండలంలోని బిట్టుపల్లి ప్రభుత్వ పాఠశాలలో నూలి పురుగు నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఉచితంగా అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని బిట్టుపల్లి సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నూలి పురుగుల నివారణతో పిల్లల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పోషకాహార లోపం, రక్తహీనత వంటి సమస్యలను నివారించవచ్చని వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, తెలుసురి రమేష్, ఏఎన్ఎం కవిత, ఆశా వర్కర్ కనుకలక్ష్మి, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మంథని వార్త



## ఆర్ టీ ఐ దరఖాస్తుదారులకు సమాచారం ఇవ్వని మున్సిపల్ అధికారులు

మంథని ప్రభాతవార్త:

మంథని మున్సిపాలిటీలో సమాచార హక్కు చట్టం 2005 కింద దరఖాస్తు చేసినా అధికారులు సమాచారం ఇవ్వడం లేదని, పైగా బెదిరింపులకు పాల్పడుతున్నారని సామాజిక కార్యకర్త దేవళ్ల అశోక్ కుమార్ ఆరోపించారు. సోమవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధికి సంబంధించి టౌన్ ప్లానింగ్ అధికారిక ఆర్ టీ ఐ దరఖాస్తు ఇవ్వగా రోజులు గడుస్తున్నా సమాచారం ఇవ్వలేదన్నారు. ఎందుకు ఇవ్వడం లేదని అడిగితే "మేము ఇవ్వము. నీ దిక్కు ఉన్న చోట చెప్పుకో" అని మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి తెగేసి చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది పట్టణంలోని ఓ ఖాళీ స్థలానికి 50 ఏళ్లుగా యాజమాన్య హక్కులు లేకపోయినా అప్పటి కమిషనర్ యాజమాన్య హక్కులు కల్పించారని తెలిపారు. ఆ ఖాళీ స్థలంలో అక్రమంగా ఇల్లు నిర్మించారని, దీనిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ స్వయంగా జిల్లా టాస్క్ ఫోర్స్ కు లేఖ రాసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. మొదట ఖాళీ స్థలానికి హక్కులు కల్పించి, ఆ తర్వాత అక్కడ అక్రమ నిర్మాణం చేయడం, దానిపై అధికారులు స్పందించకపోవడం శోచనీయం. అక్రమని కమిషనర్ రాతపూర్వకంగా చెప్పినా పై అధికారులు పట్టించుకోవడం లేదు" అని అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, ఆర్ టీ ఐ కింద సమాచారం ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని, అక్రమ నిర్మాణాన్ని కూలగొట్టాలని డిమాండ్ చేశారు.

## రచ్చపల్లి లో నూలి పురుగు నివారణ దినోత్సవం

మంథని రూరల్ ప్రభాతవార్త:

జాతీయ నూలి పురుగు నివారణ దినోత్సవ సందర్భంగా సోమవారం మండలం లోని రచ్చపల్లి అంగన్వాడీ పాఠాశాలలో నూలి పురుగు దినోత్సవాన్ని నిర్వహించారు. 1 నుండి 19 సంవత్సరాలు నిండిన పిల్లలకు ఉచిత అల్బెండ జోల్ మాత్రలు రచ్చపల్లి సర్పంచ్ కనవేన స్వప్న శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సునీత. సరిత. ఆశా వర్కర్ సునీత. పిల్లలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

రామగిరి ప్రభాతవార్త



విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని ఎంపీడీవో శైలజా రాణి అన్నారు. సోమవారం రామగిరి మండలం పన్నూరు గ్రామంలో గల కస్తూర్బా పాఠశాలను మండల వైద్యాధికారి ప్రదీప్ కుమార్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ తో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్ విద్యార్థుల అటెండెన్స్ తోపాటు వంటగది స్టాక్ రూమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వంట సామాగ్రిలో కాలం చెల్లిన వస్తువులు వాడరాదని , విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని సూచించి విద్యార్థులను సమస్యల ను అడిగి తెలుసుకున్నారు.

## పిల్లల శారీరక మానసిక ఎదుగుదలకు ఆల్బెండజోల్ మాత్రలు దోహదం

రామగిరి ప్రభాతవార్త

పిల్లల్లో పేగు పురుగుల నివారణతో పాటు వారి శారీరక మానసిక ఎదుగుదలకు ఆల్బెండజోల్ మాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయని ఎంపీడీవో శైలజ రాణి అన్నారు. సోమవారం రామగిరి మండలం పన్నూరు గ్రామంలో గల కస్తూర్బా పాఠశాల, అంగన్వాడి పాఠశాల రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో, మండల వైద్యాధికారి ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో ఆమె పిల్లలకు ఆల్బెండ జోల్ మాత్రలు వేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న నేషనల్ డి వార్మింగ్ డే కార్యక్రమాన్ని ప్రతి విద్యార్థి ప్రతి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు చిందం మహేష్ పల్లె ప్రతిమ పివి రావు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా సతీష్ రెడ్డి

పెగడపల్లి, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా పెగడపల్లి మండలం దీకొండ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు గోగురి సతీష్ రెడ్డిని నియమిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన సతీష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరిస్తానన్నారు. తనపై విశ్వాసం ఉంచి జిల్లా కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

## ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను పరిశీలించిన తహసీల్దార్

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని బతికపల్లి, లింగాపూర్ గ్రామాల్లో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని తహసీల్దార్ సయ్యద్ నిజామొద్దీన్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు, పేర్ల సవరణ, ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక సవరణ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దరఖాస్తులను నిబంధనల మేరకు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బతికపల్లి గ్రామ సర్పంచ్ ముంజ మహేశ్వరి మధుకర్ గౌడ్, లింగాపూర్ సర్పంచ్ కాశెట్టి వీరేశం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జమున, జీపీఓలు అల్తాఫ్, అజిమొద్దీన్, పంచాయతీ కార్యదర్శులు నిఖిల్ రెడ్డి, తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్, బీఎల్ఓ పెయ్యాల రాజు, బీఎల్వోలు సౌజన్య, శైలజ, రమ, మణెమ్మ, జమున, సుహాసిని, మంగ, ప్రశాంత్, రేణుక, జి. మధు, రవి పాల్గొన్నారు.

### నులిపురుగుల నివారణకై ప్రతి ఒక్కరు సహకరించాలి.

ధర్మపురి, ప్రభాతవార్త.



నులి పురుగుల నివారణ కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనబట్ల దినేష్ అన్నారు. జిల్లా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో సోమవారం నిర్వహించిన అల్బెన్డజోల్ మాత్రల పంపిణీ మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి తో కలిసి ప్రారంభించారు. దినేష్ మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్నవారందరూ ఇట్టి మాత్రలు వేసుకోవాలని సూచించారు. ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. నులిపురుగు సమస్య వల్ల రక్తహీనత ఏర్పడి, ఎదుగుదల లోపిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల మహేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు సంగి ఆనంద్, చీపురిశెట్టి రాజేష్, కె పవన్ కుమార్, ప్రశాంత్, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాల విద్యార్థినులకు ఏకరూప దుస్తుల పంపిణీ




పెగడపల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో సెర్ప్ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు కుట్టిన ఏకరూప దుస్తులను విద్యార్థినులకు సోమవారం స్థానిక సర్పంచ్ ఒరుగల అరుణ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, ఏపీఎం అంబాల రవివర్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఏకరూప దుస్తులను ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులకు అందించడం అభినందనీయమన్నారు. మహిళల ఆర్థిక సాధికారతకు తోడ్పడటంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన దుస్తులు అందించే ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ఇన్చార్జి రమ, పంచాయతీ కార్యదర్శి దాసం ప్రవీణ్, సీసీ టి. యేసుమణి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కదారి తిరుపతి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శులు ఏలగొండ కృష్ణహరి, గోగురి సతీష్ రెడ్డి, నాయకులు పుసల తిరుపతి, ఇస్లావత్ రవి నాయక్, చాట్ల విజయభాస్కర్, లింగంపెల్లి మహేష్, చెట్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

పెగడపల్లి, ప్రభాతవార్త:



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం పెగడపల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, స్థానిక సర్పంచ్ ఒరుగల అరుణ శ్రీనివాస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నులిపురుగుల నివారణ కోసం ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాత్రలు తీసుకోలేని లేదా గైర్హాజరైన విద్యార్థులకు జూలై 20న నిర్వహించే మాప్అప్ దినం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలు అందజేయనున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. పిల్లల్లో నులిపురుగుల సమస్యను నివారించడం ద్వారా రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ నరేష్ పర్యవేక్షించారు. మండలంలో మొత్తం 26 గ్రామాల్లోని 11,412 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లలిత, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సుమలత, సూపర్వైజర్ జయశీల, అంగన్వాడీ టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, సీహెచ్వోలు, పీహెచ్ఎన్లు, సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మిక పిల్లలకు సీట్ల కొరకు కౌన్సిలింగ్

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి యాజమాన్యంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం మంథని జేఎన్టీయూ లో సింగరేణి పిల్లలకు సూపర్ న్యూమరరీ క్రింద సీట్లను కేటాయించారు. కళాశాలలో సోమవారం నిర్వహించిన సీట్ల కేటాయింపు కౌన్సిలింగ్ లో సింగరేణి ఉద్యోగుల పిల్లలు ఏడు సీట్లు దక్కించుకున్నారు. ఒప్పందం ప్రకారం కార్మికుల పిల్లలకు 50, అధికారుల పిల్లలకు 5 శాతం సీట్లను ప్రతి బ్రాంచ్ లో కల్పించారు. మొత్తం 36 సీట్ల 20 మంది కార్మికుల పిల్లలు, ఒక అధికారి చిల్డ్రన్ దరఖాస్తు చేసుకున్నారు. కౌన్సిలింగ్ కు 9 మంది కార్మికుల పిల్లలు హాజరై ఏడు సీట్లను దక్కించుకున్నారు. సి ఎస్ ఎంలో నాలుగు, మైనింగ్ లో రెండు, ఇ ఇ ఇ లో ఒక సీటు తీసుకున్నారు. కళాశాల ప్రిన్స్ పాల్ బి. విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో జరిగిన కౌన్సిలింగ్ లో యూనివర్సిటీ నుంచి అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎన్. రమేష్ కుమార్, రామకృష్ణ, ఆర్ జి త్రీ ఎస్ఓ టు జి ఎం రామ్మోహన్, కార్పోరేట్ పర్సనల్ ఏజీఎం, జి.రాజేంద్ర ప్రసాద్, హెచ్ఆర్ డి, డీజీఎం మదన్ మోహన్, శ్రీకాంత్ లు హాజరైనారు.

# ధర్మపురి వార్త

## జిల్లా కాంగ్రెస్ నాయకులకు ఘన సన్మానం



పెగడపల్లి, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీలో నూతన ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన బుర్ర రాములు గౌడ్, ఏలగొండ కృష్ణహరి, సంయుక్త కార్యదర్శిగా నియమితులైన గోగురి సతీష్ రెడ్డిని పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కదారి తిరుపతి ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ ఒరుగల అరుణ శ్రీనివాస్ శాలువాలు కప్పి వారికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమించే కార్యకర్తలకు అధిష్ఠానం సముచిత గుర్తింపు కల్పిస్తూ కీలక బాధ్యతలు అప్పగిస్తోందన్నారు. రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించినట్లుగా కష్టపడి పనిచేసే నాయకులకు పార్టీలో తగిన స్థానం లభిస్తుందనే విషయాన్ని ఈ నియామకాలు మరోసారి నిరూపించాయని పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు జిల్లా కాంగ్రెస్ కమిటీని మరింత బలోపేతం చేస్తూ పార్టీ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చాట్ల విజయభాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చెట్ల కిషన్, లింగంపెల్లి మహేష్, మాజీ సర్పంచ్ రవి నాయక్, మాజీ ఎంపీటీసీ శోభ తిరుపతి, నాయకులు ఎల్లయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయని కలెక్టరేట్, డిపివో నోటీసులు

### 14న ( నేడు ) విచారణకు హాజరు కావాలని ఆదేశాలు

బుగ్గారం ప్రభాతవార్త

జిల్లా కలెక్టరేట్ అధికారులతో పాటు, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం అధికారులు సైతం ప్రజలకు వజ్రాయుధమని చెప్పబడే సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయడం లేదని సీనియర్ ఉద్యమకారుడు, సీనియర్ ఆర్టీఐ కార్యకర్త చుక్క గంగారెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ తో పాటు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయాలకు తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ పి.వి. శ్రీనివాస్ రావు నోటీసులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. తనకు సమాచారం కావాలని 2022 మే 17న సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 6(1) ప్రకారం రెండు వేర్వేరు దరఖాస్తులు చేశారు. సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీలు చేసినా అధికారులు సమాచారం ఇవ్వలేదన్నారు. ఆతర్వాత చుక్క గంగారెడ్డి తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ను ఆశ్రయించి రెండో అప్పీలు కూడా చేశారు. రెండో అప్పీల్ మేరకు విచారణ చేపట్టిన సమాచార కమిషన్ ఆర్డర్ లు.( తీర్పులు ) కూడా ప్రకటించారు. దరఖాస్తుదారుడు కోరిన సమాచారం తక్షణమే అందజేయాలని అట్టి తీర్పులలో సమాచార కమిషన్ ఆదేశించారు. అయినా జగిత్యాల జిల్లా కలెక్టరేట్ అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు చట్టాలను ఉల్లంఘించి, వారి విధులను, బాధ్యతలను కూడా దుర్వినియోగం చేసి, ఉద్దేశ్య పూర్వకంగా నేటి వరకు సమాచారం ఇవ్వలేక పోయారని చుక్క గంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎదుటి వారి నుండి ఈ అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడి ఉన్నందునే తనకు సమాచారం ఇవ్వడం లేదేమో.... అనే అనుమానాలను కూడా చుక్క గంగారెడ్డి వ్యక్తం చేశారు. దరఖాస్తుదారుడు చుక్క గంగారెడ్డి మళ్ళీ తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ కు ఫిర్యాదు చేసారు. ఆయన ఫిర్యాదును పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ పి.వి.శ్రీనివాస్ రావు జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కు, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయాలకు వేర్వేరుగా నోటీసులు జారీ చేశారు. ఈ నెల 14 సోమవారం ఉదయం 10:00 గంటలకు సమాచార కమిషన్ ముందు విచారణకు హాజరు కావాలని,.ఇవ్వాల్సిన సమాచారంతో సహా రావాలని అట్టి నోటీసులలో ఆదేశాలు జారీ చేశారు.

# గోదావరి పుష్కరాలలో ఒక్క భక్తుడికైనా అసౌకర్యం కలగవద్దు

**గోదావరి పుష్కరాలకు పకడ్బందీ కార్యాచరణతో ముందుకెళ్లాలి**

**రోజుకు 10 నుంచి 15 లక్షల మంది భక్తుల రాకను దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలి**

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘాట్లు, రహదారులు, దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యం**

**వీఐపీ మార్గాలు, పాదచారుల ప్రవేశనిష్క్రమణ మార్గాలు శాస్త్రీయంగా రూపొందించాలి**

**195 మీటర్ల ఎత్తులో కొత్త స్నాన ఘాట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి..**

**గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

రానున్న గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లాలోని వాల్గొండ, ఎర్దండి తదితర పుష్కర ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ నుండి సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రైవేట్ కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధి సిద్ధార్థ్ పాల్గొని గోదావరి పుష్కరాలకు సంబంధించి టియర్1, టియర్2, టియర్3 ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, భక్తుల సౌకర్యాలు, విజయవంతమైన నిర్వహణకు అవసరమైన చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాల సందర్భంగా ఒక్క భక్తుడికైనా అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలో రోజుకు 10 నుంచి 15 లక్షల మంది వరకు భక్తులు వచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. వాల్గొండ, ఎర్దండి వంటి ప్రధాన పుష్కర క్షేత్రాలకు వచ్చే భక్తుల సంఖ్యను అంచనా వేసి, అందుకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.సాధారణ భక్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా వీఐపీ మార్గాలను ప్రత్యేకంగా రూపొందించాలని సూచించారు. పుష్కర ఘాట్లతో పాటు సమీపంలోని దేవాలయాల అభివృద్ధి, పునరుద్ధరణ పనులను చేపట్టాలని, అవసరమైన చోట్ల రహదారి విస్తరణ ప్రతిపాదనలు సిద్ధం చేసి అత్యవసర రహదారులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.భక్తులు సులభంగా ఘాట్లకు చేరుకునేలా పాదచారుల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను శాస్త్రీయంగా రూపొందించాలని, అన్ని ప్రాంతాల్లో దిశా నిర్దేశక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సదర్మట్ బ్యారేజీ సమీపంలోని ప్రస్తుతం ఉన్న ఘాట్లు నీటమునిగే అవకాశమున్నందున 195 మీటర్ల ఎత్తులో కొత్త స్నాన ఘాట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.ఎస్ఆర్ఎస్పీ గేట్లు ఎత్తిన సమయంలో ప్రస్తుతం ఉన్న ఆలయాలు, ఘాట్లు ముంపునకు గురయ్యే పరిస్థితి ఉన్నందున ముంపు సమస్య రాకుండా తగిన ఎత్తులో కొత్త ఘాట్లను ఇంజినీరింగ్ ప్రమాణాలతో నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. కొత్తగా నిర్మించే ఘాట్లలో భక్తుల కోసం షవర్ సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని, సదర్మట్ బ్యారేజీ నీటిమట్టాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.ఎర్దండి దేవాలయ పునరుద్ధరణ, అభివృద్ధి పనుల కోసం రూ.4.25 కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి.రాజ గౌడ్ , ఆర్ !! బి, పి.ఆర్. ఇంజినీరింగ్ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, ప్రైవేట్ కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.




## నూతన కలెక్టరేట్‌ను అన్ని హంగులతో సిద్ధం చేయాలి..

**కలెక్టర్ చిత్రా మిశ్రా**

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

కరీంనగర్ నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంకా మిగిలి ఉన్న నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, కలెక్టరేట్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో నూతనంగా నిర్మించిన హెలిప్యాడ్‌ను కలెక్టర్ పరిశీలించారు. హెలిప్యాడ్ పరిసరాల్లో విస్తృతంగా గ్రీనరీ అభివృద్ధి చేసి, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.నూతన కలెక్టరేట్ భవనంలో నీటి సరఫరా, డ్రైనేజీ, విద్యుత్ లైటింగ్, సానిటేషన్ తదితర మౌలిక సదుపాయాల్లో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా గేట్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పాత కలెక్టరేట్ భవనానికి అవసరమైన రినోవేషన్ పనులను కూడా వెంటనే ప్రారంభించి, అత్యవసర మరమ్మతులను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని సూచించారు. నూతన కలెక్టరేట్‌ను అన్ని సౌకర్యాలతో, ఆధునిక ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, డీఆర్ఓ స్వామి, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నరసింహా చారి,తహసీల్దార్లు సుధాకర్,రాజేష్,అధికారులు పాల్గొన్నారు.



## ఆధునిక సాంకేతికతతో నేరాలకు అడ్డుకట్ట వేయాలి

**కేసుల దర్యాప్తులో జాప్యం చేస్తే చర్యలు**

**అర్ధ వార్షిక నేరసమీక్ష సమావేశంలో సిపి గౌస్ ఆలం**

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నేరాలకు అడ్డుకట్ట వేయాలని సిపి గౌస్ ఆలం అధికారులకు సూచించారు. సోమవారం కమిషనరేట్ లోని పోలీస్ అధికారులతో అర్ధవార్షిక నేరసమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా 202526 సంవత్సరాల తొలి అర్ధవార్షిక కాలానికి సంబంధించిన నేరాల గణాంకాలను సీపీ క్షుణ్ణంగా పోల్చి విశ్లేషించారు. నేరాల పెరుగుదల లేదా తగ్గుదలకు గల కారణాలపై చర్చిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పెండింగ్‌లో ఉన్న అన్ని సాధారణ యూఐ కేసులు, గ్రేవ్ యూఐ కేసులతో పాటు, 2024 వరకు పెండింగ్‌లో ఉన్న దీర్ఘకాలిక కేసులను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. నిర్దేశిత 60/90 రోజుల్లోగా చార్జిషీట్లు దాఖలు చేయాలన్నారు. ఎస్సీ/ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం, పోక్సో చట్టం, మహిళలపై జరుగుతున్న నేరాల దర్యాప్తు పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆస్తి సంబంధిత నేరాల ఛేదనలో వేగం పెంచాలని, చోరీకి గురైన సొత్తును బాధితులకు త్వరగా రికవరీ చేసి అందించాలని సూచించారు. సైబర్ నేరాల నమోదు, దర్యాప్తులో వేగం పెంచాలని, ఎన్సిఆర్పీ ఫిర్యాదులను తక్షణమే ఎఫ్ఐఆర్‌లుగా మార్చా లన్నారు. మొబైల్ చోరీల అదుపునకు సీఈఐఆర్ పోర్టల్ వినియోగాన్ని మరింత ముమ్మరం చేయాలన్నారు.నగరంలో సీసీ కెమెరాల ఏర్పాటు, జియో ట్యాగింగ్ పురోగతిని సమీక్షి ంచారు. ఎన్డీపీఎస్ కేసులపై ఉక్కుపాదం మోపాలని, మాదకద్రవ్యాల నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకుంటూ యువతలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, ఇసుక మాఫియా, గ్యాంబ్లింగ్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు మరింత నాణ్యమైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించడమే ప్రథమ కర్తవ్యం గా ముందుకు సాగాలని సూచించారు. ప్రతి కేసును శాస్త్రీయంగా దర్యాప్తు చేసి, నిందితులకు శిక్ష పడేలా ఈసమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్ల అమలును వేగవంతం చేయాలన్నారు. విధుల్లో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని, ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూనే నేరగాళ్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి, విజయకుమార్, మాధవి, శ్రీనివాస్ జి, వేణుగోపాల్ , యాదగిరిస్వామి లతో పాటు కమీషనరేట్ లోని అన్ని పోలీసు స్టేషన్లు, విభాగాల ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రీవెన్స్ డేలో ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

జగిత్యాల జిల్లా ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం, బాధితుల సమస్యలను నేరుగా తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించడం లక్ష ్యంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా, సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్



కుమార్ ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 15 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను ఎస్పీ గారికి నేరుగా వివరించారు. ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను జిల్లా ఎస్పీ తెలుసుకొని సంబంధిత పత్రాలను పరిశీలించి ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా, పారదర్శకంగా విచారించి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో పరిష్కరించగల సమస్యలను ఆలస్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని, విచారణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. జిల్లా పోలీసు శాఖ ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించేందుకు కట్టుబడి ఉందని, ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తోందని ఎస్పీ గారు తెలిపారు.

## డిగ్రీ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెండు

**-- డాక్టర్ వి. రాజేశ్వర రావు**

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

డిగ్రీ విద్యార్థులకు విస్తృతమైన ఉపాధి అవకాశాలు మెండు గా ఉన్నాయని, మొదటి సంవత్సరం నుండి విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకోవాలని కిట్స్ రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాజేశ్వర్ రావు అన్నారు. మండలంలోని సింగాపూర్ వీఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో జరిగిన ప్రథమ సంవత్సర ఓరియంటేషన్ కార్యక్రమంలో కిట్స్ రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాజేశ్వర్ రావు మాట్లాడుతూ... నేటి తరుణంలో డిగ్రీ విద్యార్థులకు ఉపాధి, ఉన్నత విద్యా అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు మొదటి సంవత్సరం నుండే కమ్యూనికేషన్ స్కిల్స్, నైపుణ్యాలను మెరుగుపరు చుకోవాలని ఆయన సూచించారు. సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో చదువుకుంటూనే, సివిల్ సర్వీసెస్ వంటి ఉన్నత లక్ష్యాలకు సన్నద్ధం



కావాలని ఆయన పిలుపునిచ్చారు. కళాశాల కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుంటూ, క్రీడల్లోనూ రాణిస్తూ తల్లిదండ్రులకు, తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళా శాల ప్రిన్సిపల్ టి. అజయ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాశైవాక్షయోగం వేళ పోటెత్తిన భక్తజనం

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



మాస శివరాత్రి, ఆరుద్ర నక్షత్రం, సోమవారం కలిసి వచ్చిన అత్యంత అరుదైన మహాశైవాక్షయోగం పురస్కరించు కుని పెద్దపల్లి మండలం రాగినేడు శ్రీ నాగలింగేశ్వర దేవాలయం భక్తిభావంతో ఉట్టిపడింది. మహాశైవాక్షయోగం వేళ ఆలయానికి భక్తజనం పోటెత్తారు. ఈ పవిత్ర రోజున శివయ్యను దర్శించుకుంటే విశేష ఫలితాలు దక్కుతాయనే నమ్మకంతో తెల్లవారుజాము నుంచే వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఓం నమః శివాయ అనే మంత్రోచ్చారణలతో ఆలయ ప్రాంగణమంతా దైవికమైన ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఈ విశేష పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి రూరల్ ఎస్సై శ్వేత కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు, ప్రముఖులు ఎస్సై శ్వేతకి వేదాశీర్వచనం అందించి, సోమ కుమార్ శ్రీ నాగలింగేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించి గౌరవించారు. భక్తుల రద్దీ భారీగా ఉన్నప్పటికీ ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు వారు క్యూలైన్లు, తాగునీటి సౌకర్యాలను పకడ్బందీగా ఏర్పాటు చేశారు.

## ఉమారాణి అంత్యక్రియలకు భారీగా తరలివచ్చిన ప్రజలు.

అంతర్గాం,ప్రభాతవార్త :



రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠా గూర్ తమ్ముడు ధర్మేందర్ సింగ్ భార్య ఉమారాణి అనారోగ్య తో బాధపడుతూ ఆదివారం హైదరాబాద్ లోని ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఉమారాణి పార్థివ దేహాన్ని సోమవారం రామగుండం పట్టణం లోని మజీద్ టర్నింగ్ వద్ద గల వారి స్వగృహానికి తీసుకవచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ కుటుంబ సభ్యులతో పాటు రామగుండం మేయర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉమారాణి ఠాగూర్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రామగుండం పట్టణం లోని ప్రధాన వీధుల గుండా గోదావరి తీరం వరకు వేలాదిగా తరలివచ్చిన ప్రజలు మధ్య అంతిమ యాత్ర కొనసాగింది. అనంతరం గోదావరి తీరం నది వద్ద హిందూ సాంప్రదాయం ప్రకారం ఉమారాణి అంత్యక్రియలు కుటుంబ సభ్యులు, పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు కన్నీటితో వీడ్కోలు పలుకుతూ నిర్వహించారు..

## నేడు విద్యుత్ వినియోగ దారుల సదస్సు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా

మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పాటు చేసినట్లు విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్పర్సన్ నాగ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చటం, వోల్టేజి హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకానికన్న హెచ్చు మొత్తంతో గల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. ఈ ఫిర్యాదులు ఉదయం గం.10.30 నుండి మధ్యాహ్నం గం.1.00 వరకు స్వీకరించబడునని అన్నారు. ఈ అవకాశాన్ని మండల విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు

## హెచ్ పి వి వ్యాక్సిన్ పై అవగాహ న

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా 14 సంవత్సరాల యువ కిశోర బాలికలకు హెచ్ పి వి వాక్సిన్ గురించి అవగాహన కల్పించారు.ఎలిజిబిలిటీ వయస్సు గల బాలికలను హెచ్ పి వి వ్యాక్సిన్ కి ప్రోత్స హించారు.

# చిన్నారుల ఆరోగ్యానికి నులిపురుగుల నివారణే రక్ష..

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

చిన్నారులను నులిపురుగుల బారిన పడకుండా కాపాడేందుకు ప్రభుత్వం చేపడుతున్న జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమాన్ని సోమవారం సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేసి వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొ న్న12వ వార్డు కౌన్సిలర్ అమిరిశెట్టి శ్రావణి రాకేష్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన పిల్లలే విద్యలో మెరుగైన ఫలితాలు సాధిస్తారని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది మాట్లాడుతూ నులిపురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల మందగించడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వం అందించే నులిపురుగుల నివారణ మాత్రలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, భోజనం ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన



ఆహారం తీసుకోవడం ద్వారా నులిపురుగుల నివారణ సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ, మాజీ వార్డు సభ్యులు అమిరిశెట్టి తిరుపతి, ఏఎన్ఎం రమాదేవి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి అని డెమోక్రటిక్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రావు జాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డెమోక్రటిక్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రావు జాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా జర్నలిస్టుల పిల్లలకు విద్యా ఫీజుల్లో రాయితీ లేదా ఫీజు రీయింబర్స్‌మెంట్ కల్పించడంతో పాటు జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం, గృహ స్థలాల కేటాయింపు,



జర్నలిస్టుల సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, పెండింగ్‌లో ఉన్న హామీలను వెంటనే నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. పలుమార్లు ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్లినా పరిష్కారం లభించకపోవడంతో జర్నలిస్టుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని కోరారు. జర్నలిస్టుల కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ఫీజు రాయితీ, ఆరోగ్య సేవల కోసం హెల్త్ కార్డులు, సంక్షేమ నిధుల అమలు వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహంకాళి సంపత్, బైలా కమిటీ ఉపాధ్యక్షుడు అరికిల్ల జయకుమార్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు కన్నం అవినాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్, కోశాధికారి నవీన్ కుమార్, ప్రచార కార్యదర్శి కల్లెపల్లి సతీష్, మంచిర్యాల జిల్లా కన్వీనర్ రామడుగు కొమరయ్య, పెరుక నర్సింగ్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో ప్రింట్ ఎలక్ట్రానిక్ ప్రతినిధులు హాజరై జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఏకగ్రీవంగా కోరారు.

## వాహనాలు నడిపేటప్పుడు నిబంధనలు తప్పనిసరి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

వాహనాలు నడిపేటప్పుడు నిబంధనలు తప్పనిసరి అని ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ సూచించారు. సోమవారం పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ టూ వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ కచ్చితంగా ధరించాలని, డ్రైవింగ్ లైసెన్సు, వాహన పత్రాలు, ఇన్సూరెన్స్ పత్రాలు, రోడ్డు టాక్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, ట్రిపుల్ రైడ్ చేయకూడదని, అతివేగంగా డ్రైవింగ్ చేయకూడదని ముందు వెళ్తున్న వాహనాలను ఓవర్ టేక్ చేయకూడదని సూచించారు. ఎడమవైపున ప్రయాణం చేయాలని జీబ్రా క్రాసింగ్, స్కూల్ జోన్లలో పాదాచారులను గమనిస్తూ ప్రయాణం చేయాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ జంప్ చేయకూడదని తెలిపారు. అమ్మాయిలు మొబైల్ ఫోన్లలో తెలియని వారితో



చాటింగ్ చేయడం ఫోటోస్ సెండ్ చేయడం చేయకూడదని, తెలియని నెంబర్ల నుంచి కాల్స్ లేదా మెసేజ్ వస్తే షి టీమ్ కి ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే రవీందర్, లెక్చరర్స్ పాల్గొన్నారు.

# డీ వార్మింగ్ మాత్రలతోనే పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుంది

పెద్దపల్లి, ప్రభాతవార్త:

డీ వార్మింగ్ మాత్రలతోనే పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుంది అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వై పవిత్ర తెలిపారు. సోమవారం పెద్దపల్లి జిల్లాలోని టీజీఎంఆర్ ఈఐఎస్ పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వై పవిత్ర మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందని రక్తహీనత పోషకాహార లోపం వంటి సమస్యలను తగ్గించడంలో డీ వార్మింగ్ మాత్రలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా డీ వార్మింగ్ మాత్రలను తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆమె పాఠశాలలోని



తరగతి గదులు భోజనశాల వంటశాలలను పరిశీలించి పరిశుభ్రత ప్రమాణాలను తనిఖీ చేశారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం గోర్లు శుభ్రంగా ఉంచుకోవడం పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు. పాఠశాల యాజమాన్యం పరిశుభ్రతను నిరంతరం కొనసాగిస్తూ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శ్రీరాములు, పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, పీఓ డాక్టర్ కిరణ్ కుమార్, పీఓ డాక్టర్ సంజనీష్ కుమార్, వైద్యాధికారి డాక్టర్ అతుల్య ఎస్ నాయర్, వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థలు, ఆసుపత్రుల అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో చేపట్టిన విద్యాసంస్థలు, ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి పనులను నాణ్యతతో నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలో కొనసాగుతున్న విద్యాసంస్థలు, ఆసుపత్రుల అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టిన ప్రతి అభివృద్ధి పనిని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంతో



పాటు నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచించారు. మంథని 50 పడకల ఆసుపత్రి, గుంజపడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రామగుండం నర్సింగ్ కళాశాల, వైద్య కళాశాల హాస్టల్, పెద్దపల్లి 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పనులు పూర్తయితే జిల్లాలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులు, పీఎం శ్రీ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులు, అదనపు తరగతి గదుల నిర్మాణాలు, ఇతర మౌలిక వసతుల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో టీజీఎంఐడీసీ ఈఈ విశ్వప్రసాద్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, ఏతతో పాటు సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహిస్తాం అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2026, క్లస్టర్ ఏ క్రీడల్లో కాళేశ్వరం జోన్ 48 పతకాలు సాధించడం ఎంతో గర్వకారణమన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ క్రీడాకారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఈ క్రీడల్లో పతకాలు సాధించిన విజేతలను వ్యక్తిగతంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జట్టు సమన్వయం, పరస్పర సహకారం, నిరంతర



సాధన, లోపాలను గుర్తించి వాటిని సరిదిద్దుకోవడం వల్లే ఈ స్థాయి విజయం సాధ్యమైందని చెప్పారు. పోలీస్ ఉద్యోగంలో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, సమన్వయం, జట్టు భావన అత్యంత కీలకమని తెలిపారు. క్రీడలకు సమయం కేటాయించే పోలీస్ అధికారులు, సిబ్బందికి శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. ఈ క్రీడల్లో కాళేశ్వరం జోన్ నుంచి 51 మంది పాల్గొనగా, 31 మంది క్రీడాకారులు మొత్తం 48 పతకాలు సాధించారని, వీటిలో 8 బంగారు పతకాలు, 16 వెండి పతకాలు, 24 కాంస్య పతకాలు ఉన్నాయన్నారు. పతక విజేతల్లో రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు చెందిన నలుగురు, ములుగు జిల్లా నుంచి ముగ్గురు, కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుంచి తొమ్మిది మంది, జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి 15 మంది ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కె శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏవో శ్రీనివాస్, జోన్ సూపరింటెండెంట్ సందీప్, ఆరఐలు దామోదర్, మల్లేశం, శేఖర్, రమేష్, జయశంకర్ భూపాలపల్లి ఆరఐ కాసిరామ్, కొమురంభీమ్ ఆసిఫాబాద్ ఆరఐ శ్రీనివాస్, ఆరఎసఐలు పాల్గొన్నారు.

## ఈ నెల 15న ఇందిరాపార్క్ మహాధర్నాను విజయవంతం చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఈ నెల 15న ఇందిరాపార్క్ మహాధర్నాను విజయవంతం చేయాలి అని సీపీఐఎం జిల్లా నాయకులు కల్లెపల్లి అశోక్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నప్పటికీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని వెంటనే అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి వార్షిక ఉద్యోగ నియామక క్యాలెండర్ విడుదల చేసి గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, డీఎస్సీ తదితర నియామక ప్రక్రియలను వేగవంతం చేయాలన్నారు. పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 20000 ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేసి అర్హులైన ప్రతి నిరుద్యోగ యువకుడు యువతికి అందేలా చర్యలు తీసుకోవాలని అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ప్రయోజనాలు అందించాలని కోరారు. నిరుద్యోగ భృతి హామీని అమలు చేయాలని ఉద్యోగ నియామకాలలో పారదర్శకత పాటించాలని పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం జులై 15న ఉదయం 11.00 గంటలకు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని నిరుద్యోగ యువత విద్యార్థులు ప్రజాసంఘాలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని సీపీఐఎం జిల్లా నాయకులు కల్లెపల్లి అశోక్ పిలుపునిచ్చారు.

## నేడు ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల బహిరంగ వేలం..

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలకు సుల్తానాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో నేడు ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్ తెలిపారు. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి (డీపీఈఓ), పెద్దపల్లి ఆధ్వర్యంలో ఈ వేలం పాట నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వేలంలో పాల్గొనదలిచిన వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ వెంట తీసుకురావాలని సూచించారు. అలాగే తాము బిడ్ చేయదలిచిన వాహనం అంచనా విలువలో 50 శాతం ఈఎండీ (ఎర్నెస్ట్ మనీ డిపాజిట్) మొత్తాన్ని ముందుగానే చెల్లించి మాత్రమే వేలంలో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. వేలం ప్రక్రియను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఆసక్తి గల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎక్సైజ్ శాఖ కోరింది.

## పిట్టల ఎల్లయ్యపల్లెలో మొక్కల నాటిన రవికుమార్

ఓదెల,ప్రభాతవార్త:

వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్యపల్లె గ్రామంలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు పిట్టల రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సర్పంచ్ రవికుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అమూల్య, ఉపాధి హామీ పథకం కూలీలు మరియు గ్రామస్తులు పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని వారు సూచించారు.

## శ్రీ కట్ట మైసమ్మ తల్లి ఆలయ కమాన్ నిర్మాణంకు విరాళం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్, ఎల్లమ్మ చెరువు సమీపంలో గల శ్రీ కట్టమసమ్మ తల్లి ఆలయ కమాన్ నిర్మాణానికి పెద్దపల్లి పట్టణ సాగర్ రోడ్డు చెందిన దాత దొడ్డపల్లి మధునయ్య రూ.10వేల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో, ఆలయ కమిటీ నిర్వాహకులు, బొడ్డుపల్లి శ్రీనివాస్, గుండు రంగయ్య, బుధ గడ్డ సంపత్, 12వ వార్డు కౌన్సిలర్, దొడ్డపల్లి జగదీష్, రజక సంఘం ప్రెసిడెంట్, బొడ్డుపల్లి రామ్మూర్తి, గుడికందుల శ్రీనివాస్, ముక్కెర రాజేశం, రాచమల్ల అంజయ్య, చంద్రగిరి మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ నులి పురుగుల దినోత్సవం

రుద్రంగి ప్రభాత వార్త :

రుద్రంగిలోని ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. సర్పంచ్ గండి నారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ చెలుకల తిరుపతి హాజరై విద్యార్థులకు వైద్య సిబ్బందితో కలిసి అల్బెండజోల్ మాత్రలు వేసారు. అనంతరం మాట్లాడుతూ.. ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ నులి పురుగు నివారణ మాత్రలు వేసి పురుగులను పూర్తిగా నిర్మూలించడానికి ఆల్బెండజోల్ మాత్రలు ఎంతగానో ఉపయోగపడతా యని, ఆల్బెండజోల్ మాత్రలు ఎటువంటి హాని చేయదని ప్రతి ఆరు నెలలకు ఒకసారి పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం వల్ల కడుపులో పెరిగే నట్టలను పూర్తిగా నివారించే అవకాశం ఉంటుందన్నారు. ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు ప్రతి పిల్లలకు మాత్రలు వేసేలా అటు అధికారులు ఇటు తల్లిదండ్రులు బాధ్యత తల్లిదండ్రులు వారి పిల్లలకు తప్పనిసరిగా మాత్రలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరం

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో సోమవారం డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 52 పశువులకు లంపి స్కిన్ ముద్ద చర్మవ్యాధి టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్, ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డి, గ్రామ పాలకవర్గం సభ్యులు, గోపాలమిత్ర యుగేందర్, రైతులు చిగురు రవీందర్ రెడ్డి, అంజయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా ముగిసిన పెద్దపట్నం, అగ్నిగుండ బ్రహ్మోత్సవాలు

ఓదెల,ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి (మల్లన్న) దేవస్థానంలో నిర్వహించిన పెద్దపట్నం, అగ్నిగుండ బ్రహ్మోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ముగిశాయి. తెల్లవారుజామున వేలాది మంది భక్తులు "శరణు శరణు మల్లన్న" అంటూ భక్తిశ్రద్ధలతో అగ్నిగుండంలోని నిప్పులపై నడిచి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అగ్నిగుండం దాటేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంతో కిక్కిరిసిపోయింది. ఉగాది పర్వదినాన ప్రారంభమైన మల్లన్న జాతర అగ్నిగుండ మహోత్సవంతో ఘనంగా ముగిసింది. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ తదితర పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో సదయ్య, దేవస్థాన చైర్మన్ చీకట్ల మొండయ్య ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. తాగునీరు, క్యూలైన్లు, భద్రత, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలను పర్యవేక్షిస్తూ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టారు. ఉత్సవాలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగియడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కనికె రెడ్డి సతీష్, ప్రధాన అర్చక బృందం, వివిధ గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ ఉద్యోగులు భద్రతా నియమాలు పాటించాలి - డీఈ, సేఫ్టీ ఆఫీసర్ కె. గంగారాం



గొల్లపల్లి, ప్రభాతవార్త:

విద్యుత్ శాఖలో పనిచేసే ప్రతి ఉద్యోగి ప్రమాదాలను నివారించేందుకు భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించాలని జగిత్యాల డీఈ, సేఫ్టీ ఆఫీసర్ శ్రీ కె. గంగారాం అన్నారు.గొల్లపల్లి విద్యుత్ సెక్షన్ కార్యాలయంలో నిర్వహించిన భద్రతా సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బందికి సేఫ్టీ పెప్ టాక్ నిర్వహించి, విద్యుత్ పనులు చేపట్టే సమయంలో ప్రతి ఉద్యోగి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు.విద్యుత్ లైన్లపై పనిచేసేటప్పుడు రబ్బర్ గ్లోవ్స్, రక్షణ హెల్మెట్, ఇన్సులేటెడ్ బూట్లు, సేఫ్టీ బెల్టులు వంటి వ్యక్తిగత భద్రతా పరికరాలు పీపీ ఇ తప్పనిసరిగా ధరించాలని చెప్పారు. విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి ఉద్యోగి తన ప్రాణానికి, తన కుటుంబానికి ఉన్న విలువను గుర్తుంచుకొని పనిచేయాలని సూచించారు.జిల్లాలో జీరో ప్రమాదాలు సాధించడమే లక్ష్యంగా సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సెక్షన్ పరిధిలోని ముఖ్యమైన పనితీరు సూచికలు, కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించి, శాఖ నిర్దేశించిన భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.జెన్కో వైటీపీఎస్ పవర్ ప్లాంట్‌లోని సి హెచ్ పి, ఏ హెచ్ పి యూనిట్ల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఏడీఈ పి. వరుణ్ కుమార్, ఏఈ కె. రాకేష్ కుమార్, గొల్లపల్లి, చిల్వకోడూరు సెక్షన్ల సబ్ ఇంజినీర్లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



గొల్లపల్లి, ప్రభాతవార్త:

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గొల్లపల్లి మండల వ్యాప్తంగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, కళాశాలల్లో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చిల్వకొడూరు, రాఘవపట్నం గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ, పిల్లల్లో నులిపురుగుల కారణంగా రక్తహీనత, ఎదుగుదల లోపం, పోష్టికాహార లోపం, చదువులో వెనుకబడటం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఐదేళ్లలోపు పిల్లలు ఎక్కువగా ప్రభావితమవుతారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నులిపురుగుల నివారణ మాత్రలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దాసరి తిరుపతి గౌడ్, రాఘవపట్నం సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్, ఏఎన్ఎంలు నలువాల సుమలత, బుజ్జమ్మ,పంచాయతీ కార్యదర్శి నరేష్, అంగన్‌వాడీ టీచర్లు మడ్డి జలజ, ఎస్. రమాదేవి, లావణ్య, నర్మద, భవాని, ఆశా కార్యకర్తలు వకుళ, స్వప్నతో పాటు ఉపాధ్యాయురాలు లక్ష్మీబాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్తహీనతను నివారించవచ్చు

నడిగూడెం, జూలై 13, ప్రభాతవార్త:

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం త్రిపురవరం పరిధిలోని అన్ని పాఠశాలలు , అంగన్‌వాడీ కేంద్రాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1 నుండి నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు (అల్బెండాజోల్) అందజేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది తెలిపారు. నడిగూడెం పల్లె దావకాన డాక్టర్ హరినాథ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

## ఆర్ జి త్రి ఏరియాను సందర్శించిన జి.ఎం సేఫ్టీ



రామగిరి ప్రభాతవార్త

సింగరేణి రామగుండం రీజియన్ సేఫ్టీ విభాగం జనరల్ మేనేజర్ యం.మల్లయ్య సోమవారం రామగుండం3 ఏరియాను సందర్శించారు. రామగుండం రీజియన్ సేఫ్టీ విభాగం జనరల్ మేనేజర్ ఏరియా ను సందర్శించిన సందర్భంగాజి.యం.కార్యాలయం నందు రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ వారిని శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు. తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటు జియం యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ దూప్ సింగ్, ఏరియా సర్వే అధికారి అప్సర్ పాషా, మేనేజర్ పి.శరవణన్, సీనియర్ పి.ఓ రాజేశం ఇతర పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ రేట్ కు పేరు తేవడం హర్షణీయం. సిపి .అంబర్ కిషోర్ ఝ.



రామగిరి ప్రభాతవార్త

రామగుండం కమిషనరేట్ కు పేరు తేవడం హర్షనీయమని కమిషనర్ అంబర్ కిషోర్ ఝ అన్నారు. ఇటీవల మల్కాజగిరి పరిధిలో జరిగిన తెలంగాణ పోలీస్ మీట్ స్పోర్ట్స్ లో కూరపాటి శ్రీలత మూడు పతకాలను సాధించారు. దీంతో ఆమెను రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సిపి కిషోర్ అంబర్ ఝ, అడ్మిన్ సిపి కే శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గతంలో హర్యానా రాష్ట్రంలో జరిగిన నేషనల్ పోటీల్లో పతకాలు సాధించడం జరిగిందని. మళ్లీ ఇటువంటి పతకాలను సాధించి కాలేశ్వరం జోన్ కు పేరు తేవడం హర్షనీయమని అన్నారు. శ్రీలత రామగుండం కమిషనర్ రేట్ లో ఉండడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పథకాలను సాధించాలని సిపి అన్నారు.

## అంగన్వాడీ విద్యార్థుల కు ఆల్బండ జోల్ మాత్రల పంపిణి



మంథని ప్రభాతవార్త:

జాతీయ నూలి పురుగుల దినోత్సవం పురస్కరించుకుని మంథని పట్టణంలోని అంగన్వాడి పాఠశాలలోని విద్యార్థులకు ఆల్బండోజల్ మాత్రలు పంపిణి చేశారు. సోమవారం పట్టణంలోని 16 అంగన్వాడీ సెంటర్లలోని చిన్నారులకు మాత్రలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రాజమణి తో పాటు ఆశా వర్కర్ పాల్గొన్నారు.

## సింగరేణికి చెల్లించవలసిన 54 వేల కోట్ల అప్పు ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

### నూతన బొగ్గు గనులను ఏర్పాటు చేయాలి



రామగిరి ప్రభాతవార్త

సింగరేణికి చెల్లించవలసిన 54, వేల కోట్ల రూపాయలు అప్పు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని అలాగే కొత్త నూతన బొగ్గు గనులను ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కోరిమి రాజు కుమార్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు అన్నారు. సోమవారం రామగుండం ఆర్ జి త్రీ ఓసిపి 2 లో పిట్ సెక్రటరీ ఎం. సురేష్, ఏ పోచయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గేట్ మీటింగ్ సమావేశానికి ముఖ్య అతిథులుగా వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి , బ్రాంచ్ సెక్రటరీ ఎం ఆర్ సి రెడ్డి తో కలిసి వారు హాజరై మాట్లాడుతూ,వేజ్ బోర్డు కు అడ్డుగా ఉన్నా నాలుగు లేబర్ కోడ్ ల రద్దు చేయాలని, మారు పేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని,స్వంత ఇంటి పథకం వెంటనే అమలుచేయాలని,మెషినరీ కి సంబంధించిన స్పేర్ పార్ట్స్, మైన్ కు సంబంధించిన పనిముట్లు, సేఫ్టీ కి సంబంధించిన పరికరాలు వెంటనే తెప్పించి కార్మికుల నిత్యవసర సదుపాయాలు సమకూర్చాలని వలు అంశాలపై మేనేజ్మెంట్ కు సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎల్పి పిట్ సెక్రెటరీ గంగాధర్ తో పాటు వివిధ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలి

### మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్



మంథని ప్రభాతవార్త:

మంథని పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన మున్సిపల్ రోడ్డు విస్తరణ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా సోమవారం కూల్చివేత కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ , మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ , వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ, సహకారంతో బ్రిడ్జి నుంచి డిపో వరకు, అలాగే డిపో నుంచి పోచమ్మవాడ లింక్ రోడ్డు వరకు ప్రజల సౌకర్యార్థం 90 అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.రోడ్డు విస్తరణలో భాగంగా తమ భవనాన్ని స్వచ్ఛందంగా తొలగించేందుకు ముందుకు వచ్చిన మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి,ముస్కుల సురేందర్ రెడ్డి, ముస్కుల జనార్ధన్ రెడ్డిలను ఆయన అభినందించారు. ఇదే విధంగా మిగిలిన ప్రజలు కూడా పట్టణ అభివృద్ధి కోసం సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ఇంటిగ్రేటెడ్ మార్కెట్, నాన్‌వెజ్ మార్కెట్, స్మశానవాటికతో పాటు పలు అభివృద్ధి పనులను రానున్న పుష్కరాల నాటికి పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.మంథని సమగ్ర అభివృద్ధికి ప్రజలందరూ మున్సిపాలిటీకి, పాలకవర్గానికి సహకరించాలని ఆయన కోరారు.

## నులి పురుగుల నివారణ మందులు పంపిణీ

నడిగూడెం, జూలై 13, ప్రభాతవార్త:

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ కేసగాని సరితలక్ష్మణ్ స్థానిక జెడ్ పి పాఠశాలలో సోమవారం విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, యువతకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.పిల్లలు అపరిశుభ్రంగా ఉండడం, చేతులు శుభ్రంగా కడుక్కోకపోవడం వల్ల నులిపురుగులు పుట్టుకొస్తాయని తెలిపారు.

## ఆల్బెండజోల్ మాత్రలు పంపిణి.

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

మండలంలోని రేణికుంట గ్రామంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలుక అంజనేయులు పాల్గొని పిల్లలకు నులిపురుగుల నివారణ



మాత్రల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలల్లో 01 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు ఆరోగ్య శాఖ మార్గదర్శకాల మేరకు నులిపురుగుల నివారణ మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎలుక అంజనేయులు మాట్లాడుతూ, పిల్లల ఆరోగ్య పరిరక్షణలో నులిపురుగుల నివారణ కార్యక్రమం ఎంతో కీలకమని, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా ఈ మాత్రలు వేయించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన పిల్లలతోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు, కనపర్తి చంద్రశేఖర్ అంగన్వాడీ టీచర్లు ల్యాగల స్వరూప, నల్లాల రజిత, జిఎన్ఎం పద్మ, ఆశా కార్యకర్తలు, ఎలుక విజయలక్ష్మి ్మ, శ్వేత, కర్ర అరుణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిని సన్మానించిన సామాజిక కార్యకర్త

మల్లాపూర్ ప్రభాతవార్త

మల్లాపూర్ మండల కేంద్రం లో నడిమివాడ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి చేతుల మీదుగా ఇటీవలే జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ఎన్నిక కాబడిన పూండ్ర శ్రీనివాసరెడ్డి ని సన్మానించారు. ఈ సందర్భంగా ఏనుగు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పూండ్ర శ్రీనివాస్ రెడ్డి నిరంతర శ్రమకు, నాయకత్వ పటిమకు గుర్తుగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గా ఎన్నిక అయినారని, భవిష్యత్తులో కూడా ప్రజల పక్షాన నిలబడి మరిన్ని ఉన్నత పదవులు తీసుకొని రాష్ట్ర రాజకీయాల వరకు వెళ్లాలని ఆకాంక్షి ంచారు. అనంతరం సన్మానించిన రెడ్డి సంఘం సభ్యులకు శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నడిమివాడ రెడ్డి సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు పూండ్ర లక్ష్మా రెడ్డి, ఎలాల లక్ష్మా రెడ్డి, డబ్బ రాజేందర్ రెడ్డి సింగిరెడ్డి నాగరాజు, ఏనుగు హన్మాండ్లు, కొప్పెల లక్ష్మా రెడ్డి, ఏలేటి సోమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## పిల్లలతోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం.. ..

### కెల్లెడు సర్పంచ్ ఆడెపు రజిత.

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూర్ మండలంలోని కెల్లెడు గ్రామంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం అంగన్వాడి కేంద్రం, ప్రీ ప్రైమరీ స్కూల్, మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ ఆడెపు రజిత విజయ్ ఆధ్వర్యంలో నులిపురుగుల ( ఆల్బెండజోల్) మాత్రలు పంపిణీ చేపట్టారు. ముందుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందజేసిన టెస్ట్ బుక్స్ ను సర్పంచ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రజిత విజయ్ మాట్లాడుతూ గ్రామంలోని అంగన్వాడీ ప్రభుత్వ పాఠశాలల్లో 01 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు ఆరోగ్య శాఖ మార్గదర్శకాల మేరకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా ఈ మాత్రలు వేయించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన పిల్లలతోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుమలేష్, ఉపాధ్యాయులు చామంతి, ఆశా వర్కర్ రమ, జ్యోతి, పాల్గొన్నారు.



## పచ్చునూర్ లో నులిపురుగుల నివారణ మందుల పంపిణీ

మానకొండూరు, ప్రభాతవార్త :

మానకొండూరు మండలంలోని పచ్చునూర్ గ్రామంలో సోమవారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ



పాఠశాలలోని విద్యార్థులకు గ్రామ సర్పంచ్ పార్నంది కేశవ్ ఆల్బెండల్ జోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాటాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, ఆరోగ్యవంతమైన జీవితం కోసం నులి పురుగుల నివారణ మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు తల్లిదండ్రులు తమ పిల్లలకు మందులు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణం ఆపాలంటూ కలెక్టర్ కు ఫిర్యాదు

### ముగ్గురు బాధితులు ప్రజావాణి లో వేడుకోలు

### శంకుస్థాపన పనులు కొనసాగించిన సర్పంచ్ భర్త

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిరుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామ సిసి రోడ్డు పంచాయతీ రోజుకో మలుపు తిరుగుతోంది. నిబంధనల ప్రకారమే సిమెంట్ రోడ్డు పోయటానికి పనులు సిద్ధం చేస్తున్నామని సర్పంచ్ భర్త ఒక వైపు, మరొక వైపు నిబంధనలకు విరుద్ధంగా తమ అనుమతి తీసుకోకుండానే గ్రామపంచాయతీ నోటీసు ఇవ్వకుండానే జేసిబి సహాయంతో తమ వ్యవసాయ భూమి హద్దులు చెరిపివేసి సిమెంట్ రోడ్డు పోయడానికి సర్పంచ్ భర్త రంగం సిద్ధం చేసుకుంటున్నాడుని బాధిత రైతులు ఆవుల రవీందర్, బెడిగం రమేష్, ఆవుల సత్యనారాయణ లు సోమవారం రోజున ప్రజావాణి ద్వారా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు ప్రభాత వార్తకు తెలిపారు. వీరు మాట్లాడుతూ సర్పంచ్ భర్త దౌర్జన్యంగా చెరిపివేయించిన తమ భూమి హద్దులు రెవెన్యూ శాఖ ద్వారా తిరిగి సరి చేయించి, డ్రైనేజి నిర్మాణం అనంతరం సిమెంట్ రోడ్డు వేస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, నిబంధనల ప్రకారం సిమెంట్ రోడ్డు నిర్మాణం చేస్తే తాము కూడా సహకరిస్తామని కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదు లో పేర్కొన్నట్లు బాధితులు తెలిపారు. ఇరుపక్షాలతో గ్రామ పెద్దలు నచ్చ చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. ఇదిలా ఉండగా......సర్పంచ్ భర్త పట్టు వదలకుండా సోమవారం రోజున సిమెంట్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన చేయించి సర్పంచ్, పాలక వర్గం తో కొబ్బరికాయలు కొట్టించారు.



తాను కచ్చితంగా సిమెంట్ రోడ్డు పోసి తీరుతానని, ఎవరు అడ్డు చెప్పినా వినేది, ఆగే ప్రసక్తే లేదని సర్పంచ్ భర్త అన్నారు. అవసరం అనుకుంటే అభ్యంతరం ఉన్న చోట సీసి పోయకుండా నిలిపి వేస్తామని తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

### ఎంపిడివో మహేందర్ రెడ్డి.

మెట్పల్లి, ప్రభాతవార్త:

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఎంపిడివో మహేందర్ రెడ్డి



అన్నారు. పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురకుల బాలికల పాఠశాలను ఎంపిడివో మహేందర్ రెడ్డి సోమవారం సందర్శించి, వంటశాల, కూరగాయలు, బియ్యం, వంట సామాగ్రి, ఆర్ వొ మినల్ వాటర్ ట్యాంక్ ను పరిశీలించినట్లు తెలిపారు. అలాగే పాఠశాల పిల్లలతో కలసి భోజనం చేసి, నులిపురుగుల నివారణకు విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలు వేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధురి, టీచర్స్, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో వేంపేట విద్యార్థి

మెట్పల్లి, ప్రభాతవార్త:

మండలం వేంపేట గ్రామానికి చెందిన మార్గదర్శి కాన్వెంట్ స్కూల్



పాఠశాల విద్యార్థి మారు అభిరామ్ హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్, అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొనగా.. విద్యార్థికి పాఠశాల కరస్పాండెంట్ ఏలేటి లక్ష్మి ్మ సోమవారం సన్మానం చేసి అభినందించారు. రాష్ట్రస్థాయిలో అందించిన ప్రశంస పత్రం ని విద్యార్థికి అందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏనుగు వినయ, కటకం రచన, ప్రతిభ, రమ్య, కావ్య, నీలిమ, సువర్ణ, శ్రీ కల, తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని వెనక నుండి ఢీ కొట్టి యువకుడు మృతి

దమ్మపేట రూరల్ జూలై 13 ప్రభాతవార్త :

ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టిన సంఘటనలో యువకుడు మృతి చెందాడు, ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని గట్టు గూడెం క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై రాజేష్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని గంగుల గూడెం గ్రామానికి చెందిన వంకా కిషోర్, కురం కార్తీక్, వంక శివలతో కలిసి ద్విచక్ర వాహనంపై రాత్రి 11 గంటల సమయంలో సత్తుపల్లి కి వెళుతుండగా గట్టు గూడెం క్రాస్ రోడ్డు వద్ద ముందు జాగ్రత్తలు తీసుకోకుండా అజాగ్రత్తగా జాతీయ రహదారిపై నిలుపు ఉంచిన లారీని వెనకనుంచి ఢీకొట్టడం జరిగింది. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనం నడుపుతున్న వంకా కిషోర్ సంఘటన స్థలంలోనే మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. వంకా కిషోర్ తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఫోక్సో కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

### రూ.10,000 జరిమానా విధింపు

కొత్తగూడెం లీగల్, జూలై 13 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఫోక్సో కేసులో నిందితుడు ఎదునూరి వీరయ్యపై నేరం రుజువుకావడంతో, భద్రాద్రి కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా !! సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శ్రీమతి ఎస్. సరిత సోమవారం తీర్పు వెలువరించారు.